




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
మార్చి 11, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 10 | వెల 4/-




# డీఏపై కేబినెట్‌లో నిర్ణయం

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

**ఉద్యోగులకు సంబంధించిన ఇతర నిర్ణయాలపై కూడా..**

**గవర్నర్‌తో మాట్లాడి కోదండరాంను మండలికి పంపిస్తాం**

**ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలతో సీఎం సమావేశం**

మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీఆర్‌హెచ్ఆర్డీ)లో ఆదివారం సాయంత్రం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదేళ్లుగా తమ సమస్యలను చెప్పుకోవడానికి ఉద్యోగులకు అవకాశం లభించలేదని, వారి ఆవేదన వినేవారు లేక ఇబ్బందులు పడ్డా రని సీఎం అన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే ఉద్దేశంతోనే తమ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చామని, ఆ మేరకు ప్రజా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని చెప్పారు.

హైదరాబాద్, వార్తమిర్రర్: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం (డీఏ) మంజూరుతో పాటు ఇతర అంశాలపై ఈ నెల 12న జరగనున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. గత ప్రభుత్వం ఉద్యోగ సంఘాలపై కక్ష గట్టి రద్దు చేస్తే, ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్నే రద్దు చేశారని ఎద్దేవా చేశారు. అన్ని ప్రభుత్వ శాఖల వారీగా ఉద్యోగ సంఘాలు ఉండాల్సిందేనని, మంత్రివర్గ ఉప సంఘం శాఖల వారీగా సంఘాలతో సమావేశం నిర్వహించి నిర్ణయాలు తీసుకుంటుందని చెప్పారు. ఉద్యోగ సంఘాలతో చర్చించకుండా ఎలాంటి నిర్ణయాలు తీసుకోబోమని అన్నారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీఆర్‌హెచ్ఆర్డీ)లో ఆదివారం సాయంత్రం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదేళ్లుగా తమ సమస్యలను చెప్పుకోవడానికి ఉద్యోగులకు అవకాశం లభించలేదని, వారి ఆవేదన వినేవారు లేక ఇబ్బందులు పడ్డా రని సీఎం అన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే ఉద్దేశంతోనే తమ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చామని, ఆ మేరకు ప్రజా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని చెప్పారు. ఇన్నాళ్లూ ఉద్యోగ సంఘాలకు గౌరవ అధ్యక్షులుగా కేసీఆర్ కుటుంబ సభ్యులే వ్యవహరించారని విమర్శించారు. వివిధ శాఖల్లో పనిచేస్తున్న 1100 మంది రిటైర్డ్ ఉద్యోగుల కొనసాగింపుపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. గవర్నర్‌ను సంప్రదించి ప్రొఫెసర్ కోదండరాంను శాసనమండలికి పంపుతామని, ఆయన ఎమ్మెల్సీగా ఉంటే మండలికి గౌరవమన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ఉచిత విద్యుత్ సరఫరా బాధ్యత ప్రభుత్వానిదేనని, దీనిపై మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని

(మిగతా 2వ పేజీలో)



# బోనస్ ఇచ్చే దమ్ముందా?

ఉద్యమం నుంచి వచ్చిన..రాహుల్‌గాంధీ ఎవరి పేరు చెప్పుకొని రాజకీయాల్లోకి వచ్చిండు? శ్రీధర్‌బాబు, రాజనర్సింహ, కోమటిరెడ్డి, భట్టి.. వీళ్లంతా ఎట్ల వచ్చిండ్రు? చుట్టూ వీళ్లను పెట్టుకొని రేవంత్ మాట్లాడటం గొంగట్లో వెంట్రుకలు ఏరినట్టు ఉన్నది. బరాబార్ నేను ఉద్యమం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన. నీ లెక్క ఆంధ్రోళ్ల బూట్లు నాకి, దొంగ సంచులు మోసి రాలె. ఐదుసార్లు గెలిచిన. రాంగ్ రూట్లో రాలె. చవట పనులు చేసి, ఒక పార్టీ నుంచి ఇంకో పార్టీలకు మారి రాలె. యస్.. మా అయ్య కేసీఆర్. తెలంగాణ బాపు కేసీఆర్.

-కేటీఆర్,
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

- కోడ్ రాకముందే జీవో ఇచ్చి మాట నిలబెట్టుకోవాలి
- ఎండుతున్న పంటలకు ఎకరానికి 10 వేలు ఇవ్వాలి
- రెండు లక్షల రుణమాఫీని తక్షణం అమలుచేయాలి
- పొంకనాల పోతిరెడ్డిని జనం తిట్టుకుంటున్నరు
- పేగులు మెడలోనా!.. బోటీ కొట్టేటోడివా నువ్వు?
- సీఎంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం
- 100 రోజులైనంక ప్రజలే కాంగ్రెస్‌ను బొందపెడ్తరు
- హామీలపై 15 తర్వాత రేవంత్ భరతం పడతం
- తెలంగాణలో సగం కాంగ్రెస్, సగం బీజేపీ సర్కార్
- పార్లమెంట్ ఎన్నికల్లో జైత్రయాత్ర ప్రారంభిద్దాం
- కామారెడ్డి, సిరిసిల్లలో కార్యకర్తలతో కేటీఆర్




2లో

## బీజేపీ తీర్థం పుచ్చుకున్న బీఆర్ఎస్ నాయకులు

మహబూబాబాద్, ఆదిలాబాద్ మాజీ ఎంపీలు సీతారాం నాయక్, గోడం నగేశ్‌తో పాటు శానంపూడి సైదిరెడ్డి, జలగం వెంకట్రావు చేరిక



2లో

## కవిత అనవసరంగా మాట్లాడుతున్నారు: మంత్రి సీతక్క

## భారత జాగృతి కమిటీలు అన్నీ రద్దు

**కవిత సంచలన నిర్ణయం**



2లో

భారత జాగృతి సంస్థ బలోపేతం కోసం గతేడాది కమిటీల ఏర్పాటు
నేడు ఆ కమిటీలన్నీ రద్దు చేస్తున్నట్లు ప్రకటన
విదేశీ, జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి కమిటీలన్నీ రద్దు

## ఇంకా ఐదురోజులే మిగిలింది

- కొడిమ్యాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బండి సంజయ్
- ఆరు గ్యారంటీల అమలుపై ఎంపీ బండి సంజయ్
- జగిత్యాల జిల్లా మల్యాలలో ప్రజాహిత యాత్ర



2లో

# రేపు యాదాద్రి వెళుతున్న సీఎం రేవంత్

యాదాద్రిలో సోమవారం నుంచి బ్రహ్మోత్సవాలు

తొలి రోజున స్వస్తి పూజల్లో పాల్గొననున్న రేవంత్ రెడ్డి

అనంతరం భద్రాచలం పయనం



హైదరాబాద్, వార్తమిర్రర్: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రేపు (మార్చి 11) యాదాద్రి పుణ్యక్షేత్రాన్ని సందర్శించనున్నారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి యాదాద్రిలో పర్యటిస్తుండడం ఇదే తొలిసారి. సోమవారం నుంచి యాదాద్రి గుట్టపై లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ నెల 21 వరకు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. రేపు బ్రహ్మోత్సవాల తొలి రోజున జరిగే స్వస్తి పూజలలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. ఆరుగురు మంత్రులు కూడా ఈ పర్యటనలో పాల్గొంటున్నారు. లక్ష్మీనరసింహస్వామి దర్శనం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి యాదాద్రి నుంచి భద్రాచలం పయనమవుతారు.



## చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రజలకు సమాధానం చెప్పాలి: వైఎస్ షర్మిల

2లో



2లో

## నేను డిఫరెంట్

హామీలిచ్చి మరవడం నా నైజం కాదు: మోదీ
ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తున్నాం
అభివృద్ధితో బుజ్జగింపు రాజకీయాలకు తెర: ప్రధాని

## ముఖ్యమంత్రి పదవి చేపట్టి మొదటి సారి యాదగిరిగుట్టకు వస్తున్న సందర్భంగా ఘనస్వాగతం పలుకుదాం

### భువనగిరి మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి పిలుపు



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 10 : సోమవారం తేదీ : 11-03-2024 రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి సారిగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుంటున్న సందర్భంగా వారికి ఘనంగా స్వాగతం పలికి వారితో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకోనున్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఉదయం 8:15 గం.లకు భువనగిరి బైపాస్ రోడ్ లోని న్యూ వివేరా హొటల్ నుండి బయలుదేరి స్వాగతం పలుకుతారు. కావున నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరుకావలని భువనగిరి మండల పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి కోరారు.



## చెరువులను లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగ పరిశీలన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 10 : మునుగోడు నియోజకవర్గం వ్యాప్తంగా భూగర్భ జలాలు అడుగంటిన విషయం తెలుసుకున్న వెంటనే మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారం, చెరువులను లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగ వాడ్ తో పాటు మరికొంతమంది ఇంజనీర్లతో కలిసి ఆయన చెరువును పరిశీలించారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఇంజనీర్లతో కలిసి చెరువుల నింపేందుకు అనువైన మార్గాలను చూస్తానని అన్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కౌన్సిలర్లు కోయల సైదులు, కాసర్ల మంజుల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాసర్ల శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు సూర్వి నరసింహ గౌడ్, కామిశెట్టి భాస్కర్, బోబ్బిళ్ళ మురళి గౌడ్, చింతల సాయిలు, తదితరులు పాల్గొన్నారు..



## ఎస్సై కి శుభాకాంక్షలు తెలిపిన ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు

మందమర్రి మార్చి 10: వార్త మిర్రర్ ప్రతినిధి : పట్టణ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఎస్ రాజశేఖర్ ను పట్టణంలోని ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఆదివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు ఎస్సైని శాలువాతో సన్మానించి భగత్ సింగ్ చిత్రపటాన్ని అందచేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజీమోద్దీన్,ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభు దేవ్,పట్టణ అధ్యక్షుడు నందిపేట రాజు, చరణ్,నాగరాజు,సుజిత్ లు పాల్గొన్నారు.



## నగరంలో మత్తునిచ్చే ఔషధాల విక్రయం.. ముఠాను అరెస్టు చేసిన డ్రగ్స్ కంట్రోల్ అధికారులు

సికింద్రాబాద్,వార్త మిర్రర్ మార్చి 10... సికింద్రాబాద్ రసూలురలోని మహావీర్ మెడికల్ హాల్పై టాస్క్ ఫోర్స్ అండ్ డ్రగ్స్ కంట్రోల్ అధికారులు ఆదివారం సంయుక్తంగా దాడి చేశారు. డ్రగ్స్ కు బానిసలైన వారికి ఎలాంటి ప్రిస్కిప్షన్ లేకుండా మత్తును ఇచ్చే మ్యాగ్నటస్ కాఫ్ సిరప్, ట్రోమా డాల్ ఇంజెక్షన్లతో ఇతర ఔషధాలు విక్రయిస్తున్నారు. విషయం తెలుసుకున్న అధికారులు షాప్ పై దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నాట్లు సికింద్రాబాద్ డ్రగ్స్ ఇన్స్ పెక్టర్ గోవింద సింగ్ పేర్కొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం





చిట్యాల వార్తా మిర్రర్: గ్రామాలాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రంపల్లి, వెలిమినేడు, తాళ్లవెల్లంల, వె%శీ%బాయి, నేరడ, గ్రామాలలో లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కట్టుబడి ఉందన్నారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపాలు లేకుండా గుత్తేదారులు పనులు చేయాలని అధికారులు నిబంధనల ప్రకారం పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమాలలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, తాళ్లవెల్లంల, గుండ్రంపల్లి ఎంపీటీసీ సభ్యులు వడ్డేపల్లి లక్ష్మయ్య నేత, దుబ్బ పద్మ కుమార్, ఏఎంసీ మాజీ చైర్మన్ కాట%శీ% వెంకటేశం, మాజీ సర్పంచులు అద్దెల నర్సిరెడ్డి, ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ నాయకులు ఆవుల యాదయ్య, బట్టు ఐలేష్, బండ అంజయ్య ,దోర్నాల రామచంద్రం , బండ కృష్ణయ్య , కామాటి లింగయ్య, కొంపెల్లి వెంకట్ రెడ్డి, నమ్ముల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజి మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవాలి

### శంషాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్. కే నరేందర్ రెడ్డి



వార్త మిర్రర్ శంషాబాద్ రాజీ మార్గం ద్వారా పలు కేసులు పరిష్కరించుకోవాలని శంషాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే నరేందర్ రెడ్డి అన్నారు ఆదివారం వార్త మిర్రర్ ప్రతినిధుల మాట్లాడుతూ సంబంధించి ఉన్నది. ఈనెల 11 నుండి.మన మండల పరిధిలోని అన్ని గ్రామాలకు రాజీ పడదగిన కేసులు రాజీ చేసుకోవడానికి లోక్ వరకు ఉప్పర్ పల్లి కోర్టులో లోక్ ఉంటుంది కావున రాజీ పడదగిన సులు రాజీ చేసుకోవడానికి ఆయన తెలిపారు

## నూతన రాష్ట్ర అధ్యక్షుడు గా ఎర్ర జాన్సన్ మాదిగ ఏకగ్రీవ ఎన్నిక



ఆలేరు వార్త మిర్రర్ మార్చి 10: ఆది వారం రోజు సూర్యపేట లో జరిగిన బహుజన మహాసభ రాష్ట్ర ప్రథమ మహాసభలో నూతన రాష్ట్ర అధ్యక్షుడు గా ఎర్ర జాన్సన్ మాదిగ ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా ఎర్ర జాన్సన్ మాట్లాడుతూ నాపై నమ్మకం తో అధ్యక్షుడుగా ఎన్నిక చేసిన తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల బహజన మహాసభ ముఖ్య నాయకులకు, వివిధ కుల, ప్రజా సంఘల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అందుబాటులోకి రానున్న వందే భారత్ స్లీపర్ రైళ్లు.. అద్భుతమైన ఫీచర్స్



రాబోయే ఆరు నెలల్లో దేశవ్యాప్తంగా రైల్వే ప్రయాణికులు కొత్త వందే భారత్ రైలు బహుమతిని ఇవ్వబోతుంది మోడీ ప్రభుత్వం. ఇప్పటికే ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు మంచి ఆదరణ లభిస్తోంది. ఇప్పుడు సెమీ హై స్పీడ్ సిరీస్ వందే భారత్ స్లీపర్ రైళ్లు అందుబాటులోకి రానున్నాయి. ప్రయాణికుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని బెంగళూరులో ప్రత్యేక స్లీపర్ కోచ్‌లను సిద్ధం చేస్తున్నారు. బీఈఎంఎల్. రాబోయే ఆరు నెలల్లో దేశవ్యాప్తంగా రైల్వే ప్రయాణికులు కొత్త వందే భారత్ రైలు బహుమతిని ఇవ్వబోతుంది మోడీ ప్రభుత్వం. ఇప్పటికే ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు మంచి ఆదరణ లభిస్తోంది. ఇప్పుడు సెమీ హై స్పీడ్ సిరీస్ వందే భారత్ స్లీపర్ రైళ్లు అందుబాటులోకి రానున్నాయి. ప్రయాణికుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని బెంగళూరులో ప్రత్యేక స్లీపర్ కోచ్‌లను సిద్ధం చేస్తున్నారు. బీఈఎంఎల్ రూపొందించిన వందే భారత్ స్లీపర్ ప్రోటోటైప్ ట్రైన్ కార్ బాడీ నిర్మాణాన్ని శనివారం రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వందేభారత్ స్లీపర్ రైలును 6 నెలల్లో నడపాలన్నారు.కొత్త తరహాలో కోచ్‌లను రూపొందిస్తున్నాం..వందే భారత్ చైర్ కార్ విజయవంతమైన తర్వాత నమో-భారత్ (రాపిడ్ రైల్ ట్రాన్సిట్ సిస్టమ్), అమృత్ భారత్ రైలు (పుష్-పుల్ ట్రైన్ టెక్నాలజీ) ప్రారంభించామని చెప్పారు. దేశంలో వందే భారత్ స్లీపర్, వందే మెట్రో రైళ్లను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం యోచిస్తోంది. వందే భారత్ స్లీపర్ వెర్షన్‌ను మళ్లీ ట్రాక్‌లోకి తీసుకువచ్చే పని వేగంగా జరుగుతోంది. దీని కోచ్‌ల నిర్మాణం, పైకప్పును కొత్త పద్ధతిలో డిజైన్ చేస్తున్నారు. ఫర్నిషింగ్ కూడా త్వరలో ప్రారంభించి ఆరు నెలల్లో పూర్తి చేయాలని భావిస్తున్నారు.కొత్త వందే భారత్ స్లీపర్ రైలు ఎలా ఉంటుంది?కొత్త స్లీపర్ రైలు విశేషాలను రైల్వే మంత్రి వైష్ణవ్ వివరించారు. వందేభారత్ కోచ్‌లలో ఎయిర్ కండిషనింగ్ (ఏసీ), వైరస్ నియంత్రణ వ్యవస్థ, తగ్గిన షాక్, నాయిస్, వైబ్రేషన్, స్లీపర్ బెర్త్‌లు, ఎక్స్‌టీరియర్స్ వంటి అధునాతన ఫీచర్లు ఉంటాయని ఆయన చెప్పారు. అమృత్ భారత్ రైలుతో పాటు మొత్తం మూడు వందే భారత్ రైళ్లకు ప్రయాణీకులు, ఉద్యోగుల సలహాపై నిరంతరం మార్పులు చేయనున్నారు. , పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా మధ్య నడుస్తున్న అమృత్ భారత్ రైలుకు మంచి స్పందన వచ్చిందని, ఇందులో 100 శాతం సీట్లు నిండిపోయాయని ఆయన అన్నారు. ప్రస్తుతం రైల్వేశాఖ అదనంగా 100 అమృత్ భారత్ రైళ్లను సిద్ధం చేస్తోంది. చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ 16 కార్ల వందే భారత్ స్లీపర్ వెర్షన్ రైలు సెట్‌ల 10 రేక్‌ల రూపకల్పన, తయారీ, కమీషన్ కోసం మే 2023లో %దీజుమీ% లిమిటెడ్‌తో ఆర్డర్ చేసింది. వందే భారత్ స్లీపర్ వెర్షన్ ఫీచర్లు? దీని కోచ్‌లలో ఇంటీరియర్, మాడ్యులర్ ప్యాంట్రీ, ఫైర్ సెక్యూరిటీ, వికలాంగుల కోసం ప్రత్యేక సౌకర్యాలు, ఆటోమేటిక్ డోర్, సెన్సార్ ఆధారిత ఇంటర్‌కమ్యూనికేషన్ గేట్, ఆధునిక టాయిలెట్, యూఎస్‌బీ ఛార్జింగ్ పాయింట్, ఇంటిగ్రేటెడ్ రీడింగ్ లైట్, పబ్లిక్ అనౌన్స్‌మెంట్, కనిపించే సమాచారంతో కూడిన స్టీల్ బాడీ ఉంటుంది.

## పెట్టుబడిపై షాకింగ్ రాబడి.. రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడిలో ఈ టిప్స్ మస్ట్



రియల్ ఎస్టేట్ సంపద సృష్టి ఆర్థిక భద్రత కోసం ఒక శక్తివంతమైన మార్గంగా నిలుస్తుంది. ఈ పెట్టుబడి ప్రత్యేక ప్రయోజనాలను అందిస్తుంది. అయితే పెట్టుబడిదారుల అలసత్వం సొమ్మును కోల్పోయేలా చేస్తుంది. ముఖ్యంగా అధిక రాబడి కోరుకునే వారు కొన్నిటిప్స్ పాటిస్తే పెట్టుబడికి భద్రత ఉంటుందని నిపుణుల వాదన. ఈ నేపథ్యంలో రియల్ ఎస్టేట్ పెట్టుబడి సమయంలో నిపుణులు సూచించే టాప్ టిప్స్ గురించి ఓ సారి తెలుసుకుందాం. భారతదేశంలో వివిధ పెట్టుబడి ఎంపికలు మంచి రాబడినిస్తాయి. అయితే రియల్ ఎస్టేట్ పెట్టుబడి ద్వారా వారి ఆర్థిక విధిని నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. రియల్ ఎస్టేట్ సంపద సృష్టి ఆర్థిక భద్రత కోసం ఒక శక్తివంతమైన మార్గంగా నిలుస్తుంది. ఈ పెట్టుబడి ప్రత్యేక ప్రయోజనాలను అందిస్తుంది. అయితే పెట్టుబడిదారుల అలసత్వం సొమ్మును కోల్పోయేలా చేస్తుంది. ముఖ్యంగా అధిక రాబడి కోరుకునే వారు కొన్నిటిప్స్ పాటిస్తే పెట్టుబడికి భద్రత ఉంటుందని నిపుణుల వాదన. ఈ నేపథ్యంలో రియల్ ఎస్టేట్ పెట్టుబడి సమయంలో నిపుణులు సూచించే టాప్ టిప్స్ గురించి ఓ సారి తెలుసుకుందాం. ప్రభుత్వ మద్దతు రియల్ ఎస్టేట్ పెట్టుబడిలో సమాన అవకాశాలను పెంపొందించడంలో ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయి. మూలధనాన్ని పొందడంలో, ఆస్తిని సంపాదించడంలో ఎదుర్కొనే సవాళ్లను పరిష్కరించడానికి ఈ కార్యక్రమాలు ప్రత్యేకంగా రూపొందించారు. ఈ పథకాలను ఉపయోగించుకోవడం ద్వారా మహిళలు తమ ఆర్థిక భద్రతను పెంపొందించుకోవచ్చు. అలాగ ఆస్తి యాజమాన్యంతో పెట్టుబడిపై వారి ఆకాంక్షలను గ్రహించగలరు. ముఖ్యంగా తక్కువ వడ్డీ రుణాల కోసం కేటాయింపులను కలిగి ఉంటాయి. ఈ రుణాలు తగ్గిన వడ్డీ రేట్లతో పాటు సౌకర్యవంతమైన రీపేమెంట్ ఆప్షన్‌ల వంటి అనుకూలమైన నిబంధనలతో వస్తాయి. అదనంగా రియల్ ఎస్టేట్ పెట్టుబడిలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వాలు పన్ను రాయితీలతో పాటు తగ్గింపులను అందిస్తుంది. ఫైనాన్షియల్ ప్లానింగ్ మంచి ఆర్థిక ప్రణాళిక, బడ్జెట్ విజయవంతమైన రియల్ ఎస్టేట్ పెట్టుబడి వ్యూహానికి ప్రాథమికమైనవి. మీ పెట్టుబడి లక్ష్యాలు, సమయపాలన, రిస్క్ టాలరెన్స్‌ను వివరించే సమగ్ర ఆర్థిక ప్రణాళికను అభివృద్ధి చేయాలి. వాస్తవిక బడ్జెట్‌కు అనుగుణంగా ఆస్తి సేకరణ, నిర్వహణ, సంభావ్య పునర్నిర్మాణాల కోసం నిధులను కేటాయించాలి. శ్రద్ధతో ఆర్థిక నిర్వహణ సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోవడం, దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారిస్తుంది. ఇవి కూడా చదవండిఅసెట్ క్లాసులు, లొకేషన్‌లురిస్క్‌ని తగ్గించడానికి, రాబడిని ఆప్టిమైజ్ చేయడానికి వివేకవంతమైన పెట్టుబడి వ్యూహంగా డైవర్సిఫికేషన్ నిలుస్తుంది. రెసిడెన్షియల్, కమర్షియల్, వేర్‌హౌసింగ్ వంటి విభిన్న రియల్ ఎస్టేట్ అసెట్ క్లాస్‌లలో మీ పెట్టుబడులను వైవిధ్యపరచాలి. ఎక్కువ ప్రాప్యత కోసం ఆస్తుల పాక్షిక యాజమాన్యాన్ని అన్వేషించడాన్ని పరిగణించాలి. అంతేకాకుండా అభివృద్ధి చెందుతున్న ప్రభుత్వ అభివృద్ధి కారణంగా టైర్-2, టైర్-3 నగరాల్లో అవకాశాలను విస్మరించకూడదు. ఆర్థిక అక్షరాస్యత విజయవంతమైన రియల్ ఎస్టేట్ పెట్టుబడికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలతో మిమ్మల్ని మీరు సన్నద్ధం చేసుకోవడానికి మీ ఆర్థిక అక్షరాస్యతను మెరుగుపరచడంలో పెట్టుబడి పెట్టాలి. ఆర్థిక నిర్వహణ, ఆస్తి మదింపు, పెట్టుబడి విశ్లేషణపై దృష్టి సారించే విద్యా వనరులు, వర్క్‌షాప్‌లు, సెమినార్‌ల నుంచి ప్రయోజనాన్ని పొందవచ్చు. తనఖా ఫైనాన్సింగ్, ఆస్తి పన్నులు, నగదు ప్రవాహ విశ్లేషణ వంటి కీలక ఆర్థిక అంశాలతో మిమ్మల్ని మీరు పరిచయం చేసుకోవాలి. మీ ఆర్థిక అక్షరాస్యతను బలోపేతం చేయడం వల్ల మీరు సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి, రియల్ ఎస్టేట్ పెట్టుబడికి సంబంధించిన సంక్లిష్టతలను నమ్మకంగా నావిగేట్ చేయడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది నెట్‌వర్కింగ్ మీ రియల్ ఎస్టేట్ పెట్టుబడి ప్రయాణానికి మద్దతు ఇవ్వడానికి మార్గదర్శకులు, సహచరులు, పరిశ్రమ నిపుణులకు సంబంధించిన బలమైన నెట్‌వర్క్‌ను ప్రోత్సహించాలి. అనుభవజ్ఞులైన పెట్టుబడిదారులు, రియల్ ఎస్టేట్ నిపుణులు, మార్గదర్శకత్వం, సలహాలు నిర్దేశించే ఆర్థిక సలహాదారులతో మార్గదర్శకత్వ అవకాశాలను తెలుసుకోవాలి. సారూప్యత ఉన్న వ్యక్తులతో కనెక్ట్ అవ్వడానికి మరియు మీ వృత్తిపరమైన నెట్‌వర్క్‌ని విస్తరించడానికి నెట్‌వర్కింగ్ సమూహాలు, ఆన్‌లైన్ ఫోరమ్‌లు, స్థానిక సంఘాలను ఆశ్రయించడం ఉత్తమం. మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..



## ఆల్ ఇండియా ఓబిసి జాక్ నాయకులు,, రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గేను సన్మానించిన రజక సంఘం నాయకులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 10 : చట్టసభలలో బీసీల వాటా కోసం బీసీ మహా పాదయాత్ర ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలానికి చేరుకుంది. పాదయాత్రలో భాగస్వామి అయినా ఆలిండియా ఓబీసీ జాక్ నాయకులు రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గేను రజక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి మురళీకృష్ణ, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండలాధ్యక్షుడు ఎలిమినేటి నగేష్,నాయకులు వెలిమె కన్నె సత్యనారాయణ, ఎలిమినేటి ఎలంధర్, ఎలిమినేటి రమేష్, ఉపాధ్యాయ సంఘం నాయకులు వెలిమినేటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సావిత్రిబాయి పూలే 127 వ వర్ధంతి వేడుకలు

### సావిత్రిబాయి పూలే విగ్రహానీకు పూలమాలలు

### వేసి ఘనంగా నివాళులర్పించిన జక్కిడి ప్రభాకర్ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.... ఎల్. బి నగర్ నియోజకవర్గం, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి మనసురాబాద్ డివిజన్లో సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆడపిల్లల చదువు కోసం పాటు పడిన మహిళా చైతన్య మూర్తి, సమాజం లో రుగ్మతలు రూపుమాపడానికి ఎంతగానో కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని, వారి సేవలు మరువలేమని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి కళ్లెం నరసింహారెడ్డి, కెకెసి రాష్ట్ర నాయకులు రాజశేఖర్ రెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు ఆలూరి పుల్లయ్య, సీనియర్ నాయకులు పృథ్వీరాజ్, నరసింహ రావు,ఎర్ర మహేందర్, విటల్ రెడ్డి రఘుపతి,ఆంజనేయులు, బొంగు వెంకటేష్, సాయి, ఉత్సవ కమిటీ సభ్యులు మేడిగ శ్రీధర్,స్వామి,నాగరాజు, కె.వి గౌడ్,రాజు,నరేష్,చారి తదితరులు పాల్గొన్నారు.

# నేడు యాదాద్రికి సీఎం రేవంత్ రెడ్డి

### బ్రహ్మోత్సవ ప్రారంభ

### పూజలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నేడు యాదాద్రికి సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఉదయం 8.45 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి బయలుదేరి యాదగిరిగుట్టకు చేరుకుంటారు అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా 9:30 గంటలకు యాదాద్రి ఆలయానికి చేరుకుంటారు బ్రహ్మోత్సవ ప్రారంభ పూజలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి 10. 30 గంటలకు అక్కడి నుండి బయలుదేరి 11 గంటలకు హెలికాప్టర్ వద్దకు చేరుకుంటారు అక్కడ నుంచి తిరిగి భద్రాచలం మన్ను గోరు లో జరిగే కార్యక్రమంలో పాల్గొననున్నారు సీఎం రేవంత్ రెడ్డి తో పాటు మరి కొంతమంది మంత్రులు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. సైతం హాజరు అవ్వనున్నారు

## సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని మహిళలు విద్యావంతులు కావాలి

### విద్యతోనే మహిళా సాధికారత

### స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా వార్త మిర్రర్ దినపత్రిక తో స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ మహిళలు ఎన్ని ఆటంకాలు ఎదురైనా విద్యను అభ్యసించాలని తెలిపారు. సావిత్రిబాయి పూలే చదువు నేర్చుకోవడానికి, నేర్పడానికి అనేక ఆటంకాలను అవరోధాలను దాడులను ఎదుర్కొని బాలికలకు విద్యను బోధించారని గుర్తు చేశారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని మహిళలు విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు. రాపర్తి సురేష్ గౌడ్ సావిత్రిబాయి పూలే మహిళలు విద్యావంతులు కావడానికి ఎన్నో అవరోధాలు ఎదుర్కొని విద్యాబాటను వేశారన్నారు. నేటి సమాజంలో మహిళలే విద్యలో ముందంజలో ఉన్నారని అన్నారు యువత మద్యం, గంజాయి, డ్రగ్స్, పేకాట, బెట్టింగ్, జూదము, తదితర వ్యసనాల బారి నుండి యువత బయటపడి విజ్ఞానవంతులు కావాలని కోరారు. సమాజంలో జరుగుతున్న సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనే చైతన్యాన్ని సాధించాలని రాపర్తి సురేష్ గౌడ్. ఉద్బోధించారు.



## సోమవారం యాదగిరిగుట్టకు రానున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 10 :సోమవారం రోజు యాదగిరిగుట్ట వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆహ్వానం మేరకు యాదగిరిగుట్ట వార్షిక బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నారు.సోమవారం ఉదయం 9:30నిమిషాలకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి బ్రహ్మోత్సవాలను ప్రారంభిస్తారు.సిఎంతో పాటు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ,మంత్రులు దేవాదాయ,అటవీ శాఖ,మంత్రి కొండ సురేఖ ,రోడ్లు భవనాల,సినిమాటోగ్రాఫి శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ,రెవెన్యూ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సితక్కరవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ,ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణరావు ,అలాగే మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు ,యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని బ్రహ్మోత్సవాల సందర్భంగా దర్శించుకొనున్నారు.

# ఆత్మకూరు(ఎం)మండలం చేరుకున్న బి.సి మహా పాదయాత్ర

### 200కిలో మీటర్లు పూర్తి చేసిన బిసి మహా పాదయాత్ర

### ఘన స్వాగతం పలికిన ఆత్మకూరు(ఎం)మండల నాయకులు

### చట్టసభల్లో బి.సి ల వాటా ఉద్యమానికి అండగా ఉంటామని ప్రతిజ్ఞ



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 10 : చట్టసభల్లో బి సి వాటా సాధన కోసం 200 కిలో మీటర్ల పాదయాత్ర పూర్తి చేసుకొని యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలానికి చేరుకున్న బృందానికి మండల నాయకులు, ప్రగతిశీలవాదులు ఘన స్వాగతం పలికారు. బి.సి ల న్యాయమైన పోరాటానికి కులాలకు, పార్టీలకు అతీతంగా సంఘీభావం పలికారు. ఈ సందర్భంగా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని దీరురాలు చాకలి ఐలమ్మ, బొమ్మగాని ధర్మబిక్షం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆత్మకూరు ఎం.పి.పి తండ మంగమ్మ గౌడ్, సర్పంచ్ జెన్నాయికోడే నగేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బీసు చందర్ గౌడ్ లు మాట్లాడారు. బి.సి లకు చట్టసభల్లో వాటా కోసం జాక్ నాయకులు చేస్తున్న పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుందని, అలాంటి పోరాటంలో మేము కూడా కలిసి నడుస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఛైర్మన్ సాయిని నరేందర్, వైస్ చైర్మన్లు వెలుగు వనిత, పటేల్ వనజక్క, తెలంగాణ బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్, హిందూ బి.సి మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్ధేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా బరిస్తున్న బానిసత్వం పోయి అభివృద్ధి జరగాలంటే చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో వాటా సాధించాలని అన్నారు. చట్టసభల్లో వాటా సాధన కోసం కొనసాగుతున్న బి.సి మహా పాదయాత్రను జయప్రదం చేయాలని, తెలంగాణలో మొదలైన ఈ యాత్ర వాటా సాధన కోసం ఢిల్లీ వరకు బి.సి దండయాత్ర చేస్తామని అందుకోసం లక్షలాదిగా ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. బి.సి లు వాస్తవ పరిస్తులపై అవగాహన పెంచుకొని ఐక్యంగా పోరాడితేనే చట్టసభల్లో వాటా సాధిస్తామని అన్నారు. పాదయాత్ర బృందం, స్థానిక నాయకులు కలిసి మండలంలోని వివిధ గ్రామాల్లో చట్టసభల్లో చాకలి ఐలమ్మ, మారోజు వీరన్న, సర్దార్ సర్వాయి పాపన్న, పండుగ సాయన్న, బెల్లి లలిత, దొడ్డి కొమురయ్య, కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి వీరుల స్ఫూర్తిగా వాటా సాధిస్తామని, మేమంతమంధిమో మాకంత వాటా కావాలని, బి.సి ల ఐక్యత వర్ధిల్లాలని వీధుల్లో నినాదాలు ఇచ్చి ప్రచారం కొందాగించారు. ఆత్మకూరు(ఎం) మండలం పుల్లాయిగూడెంలో ఉద్యమాల ఉపాధ్యాయులు ఉ.సా కు నివాళులు అర్పించి ఉ.సా కలలుకన్న సామాజికన్యాయ రాజ్య స్థాపన కోసం జరిగే పోరాటంలో ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు."ఉద్యమకారులకు సన్మానం"మండల కేంద్రానికి చేరుకున్న పాదయాత్ర నాయకులకు, వారి బృందాన్ని శాలువాలతో సత్కరించారు. మహిళ పాదయాత్ర నాయకులు పటేల్ వనజక్క, వెలుగు వనిత, సింగారపు అరుణ, గడిపె విమల లకు ఆత్మకూరు(ఎం) మండల ఎం.పి.పి తండ మంగమ్మ గౌడ్ శాలువాలతో సత్కరించారు. పాదయాత్రలో ఆల్ ఇండియా ఒబిసి జాక్ నాయకులు రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే కు ఆత్మకూరు(ఎం) మండల రజక సంఘం నాయకులు ఎలిమినేటి మురళి, సత్యనారాయణ, ఎలిమినేటి నగేష్, ఎలిమినేటి ఎలేందర్, పైండ్ల సతీష్, ఎలిమినేటి సోమయ్యలు సన్మానం చేశారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా పాదయాత్ర మహిళా బృందం స్థానిక ఎం.పి.పి తండ మంగమ్మకు సన్మానం చేశారు. పాదయాత్ర బృందంలో సింగారపు అరుణ, బుచ్చిబాబు, గడిపిపె విమల, బాలస్వామి, ఎర్రమల్ల శ్రీను, బుచ్చిబాబు, చెన్న శ్రావణ్ కుమార్, ఎర్ర శ్రీహరి గౌడ్, గిరగాని బిక్షపతి గౌడ్, అజయ్ పటేల్, చాపర్తి కుమార్ గాడ్గే, అనంతుల రాంప్రసాద్, కొంగర నరహరి, విశ్వపతి, బత్తుల రాంనర్సయ్య, పర్వత సతీష్, కుంట విజయ్ కుమార్, దుబ్బకోటి ఆంజనేయులు, పంతుల మల్లయ్య తదితరులు పాల్గొనగా స్థానిక నాయకులు జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్త, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు ముద్ధసాని సిద్దయ్య గౌడ్, వివిధ కుల సంఘాల నాయకులు తండ శ్రీశైలం గౌడ్, పంజాల నర్సయ్య గౌడ్, పోతగాని మల్లేష్ గౌడ్, ఎద్దు వెంకటేశ్వర్లు, ఎలగందుల మహేష్, మాజీ సర్పంచ్ జన్నాయికొండే నగేష్, కానుగంటి శ్రీశైలం, నల్ల చంద్రస్వామి, కొండపల్లి ముత్యాలు, ఎలిమినేట్ మురళి, ఎలిమినేటి ఎలేందర్, పంజాల సమ్మయ్య, రంగ స్వామిగౌడ్, గుండగాని ఐలయ్య గౌడ్, మోటకొండూరు మండలం కాటపల్లి గ్రామంలో నాయకులు పచ్చిమట్ల మదార్ గౌడ్, అమరేందర్ గౌడ్, రమేష్ గౌడ్, మహేష్ గౌడ్ తదితరులు స్వాగతించి ఆశ్రయమిచ్చి మద్దతు పలికారు.



## పిఆర్టీయు తెలంగాణ సంఘంలో చేరిన నాతి మల్లేష్ గౌడ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 10 : పిఆర్టీయు తెలంగాణ సంఘంలో చేరిన నాతి మల్లేష్ గౌడ్. శనివారం రోజు రవీంద్రభారతిలో జరిగిన ఒక కార్యక్రమంలో పిఆర్టీయు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా యాదాద్రి జిల్లాకు చెందిన పిఆర్టీయు టిఎస్ జిల్లానాయకులు నాతి మల్లేష్ గౌడ్ మరియు ఇతర సభ్యులు పిఆర్టీయు-తెలంగాణ సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గార్లపాటి ఉమాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పర్వతి సత్యనారాయణ,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గిరిధర్ రేపాక, ప్రధాన కార్యదర్శి బింగి భాస్కర్, మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, కార్యదర్శులు వనం శ్రీనివాస్ , రాజేంద్రప్రసాద్, బారపాటి అశోక్ , నల్గొండ జిల్లా అధ్యక్షులు చిలుముల బాల్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర కార్యవర్గం నాతి మల్లేష్ గౌడ్ ని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా నియమించింది. ఈ సందర్భంగా నాతి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో సంఘ పటిష్టతకు కృషిచేసి ఉపాధ్యాయుల సమస్యలను తీర్చడంలో తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి ఘనంగా నివాళులు




ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 10 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో నల్ల చంద్రస్వామి మాదిగ, కానుగంటి శ్రీశైలం కురుమ ఆదివారం రోజు సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటం చేసి మహిళ విద్యాభివృద్ధికి ఎనలేని కృషిచేసిన సామాజిక కార్యకర్త రచయిత్రి, తొలితరం మహిళ ఉద్యమకారిని,సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి అణగారిన వర్గాల్లో విద్యావ్యాప్తి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త,బాలికల విద్యకై అవిరళ కృషి చేసిన ప్రథమ మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని వారు ఐలయ్య కొనియాడారు.




## తొలి మహిళా ఉపాధ్యాయురాలికి నివాళులర్పించిన టీఆర్ఆర్ఎస్ నాయకులు

హైదరాబాద్, మార్చ్ 10 (వార్త మిర్రర్ ): హైదరాబాద్ నల్లకుంట శతాబ్ది భవనంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి (టీఆర్ఆర్ఎస్) హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కొండ్రాతి రమేష్ అధ్వర్యంలో ఆదివారం సావిత్రి బాయి పూలే 127వ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక,రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు,రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి బేగంపేట నర్సింహ ,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొమ్మరాజు కృష్ణ,నాగర్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్లనర్వ శ్రీశైలం,హైదరాబాద్ జిల్లా సంయుక్త కార్యదర్శి తిప్పరాజు కృష్ణ, జిల్లా వర్కింగ్ సెక్రటరీ సిహెచ్. అడివయ్య, ఈసందర్భంగా రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి బేగంపేట నర్సింహ మాట్లాడుతూ ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన తీరు విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మి పూణేలో మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించిన మొదటి పంతులమ్మగా పేరు సంపాదించుకున్న తీరు నేటి యువతీయువకులు సావిత్రి బాయి బాటలో నడిచి సమసమాజ స్థాపనకై ప్రతిఒక్కరు కృషి చేయాలని వారు కోరారు.



## చామల కిరణ్ కుమార్ రెడ్డికి భువనగిరి ఎంపీ టికెట్ కేటాయించాలి పల్లెర్ల యూత్ కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూర్(ఎం)వార్త మిర్రర్ మార్చి10 :జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా యువకుడు విద్యావంతుడు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి సుపరిచితుడు టిపిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఎంపీ టికెట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కోరిన పల్లెర్ల యూత్ కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరిగిన సర్వత్రిక ఎన్నికలు తెలంగాణ సోషల్ మీడియా బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించి ప్రభుత్వ ఏర్పాట్లు క్రియాశీలక పాత్ర పోషించి అలాగే మా భువనగిరి పార్లమెంటు సెగ్మెంట్ లోని ఏడు నియోజకవర్గంలో ఆరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలవడంతో ప్రధాన బాధ్యత పోషించిన చామల కిరణ్ కుమార్ రెడ్డికి టికెట్ కేటాయిస్తే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆశీస్సులతో భారీ మెజార్టీతో గెలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కన్నెబోయిన రవికుమార్ యాదవ్ లోడి రాజశేఖర్ గౌడ్ తిమ్మేటి మల్లేష్ యాదవ్ కన్నబోయిన మచ్చగిరి యాదవ్ వస్పరి కిరణ్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యదర్శిగా:చిలివేరు దుర్గయ్య



గట్టుప్పల్, మార్చి 10(వార్త మిర్రర్ ): నల్గొండ జిల్లా నూతన కార్యవర్గంలో జిల్లా బీజేపీ కార్యదర్శిగా గట్టుప్పల్ మండలంకు చెందిన చిలివేరు దుర్గయ్య ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దుర్గయ్య మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం తన వంతు భాద్యత నిర్వహిస్తాను అని తెలపడం జరిగింది. తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి కి,రాష్ట్ర, జిల్లా,మండల నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.



## మున్సిపల్ కార్మికులకు పిఎఫ్ చెల్లించాలి

### 12న మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా.

### సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు ఎండి సలీం

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి. నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న 110 మంది కాంట్రాక్ట్ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ చెల్లించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ( సీఐటీయూ) పట్టణ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎండి సలీం, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య లు డిమాండ్ చేశారుఆదివారం సుందరయ్య భవన్లో నల్లగొండ మున్సిపాలిటీలోని పిఎఫ్, ఈఎస్ఐ అమలు కానీ కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలో కాంట్రాక్ట్ కార్మికులుగా వివిధ విభాగాలలో పనిచేస్తున్నారని అన్నారు .వారికి నేటికి పిఎఫ్ ఈఎస్ఐ చెల్లించకపోవడం తీవ్ర విచారకరమని అన్నారు. 110 మంది కార్మికులకు పీఎఫ్ ,ఈఎస్ఐ చెల్లించకపోవడానికి గల కారణాలను మున్సిపల్ అధికారులు చెప్పలేక దాటవేస్తూ కాలయాపన చేస్తున్నారని అన్నారు. వెంటనే 110 మంది మున్సిపల్ కార్మికులకు పీఎఫ్ ,ఈఎస్ఐ చెల్లించాలని మార్చి 12న మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని తెలిపారు ఇప్పటికైనా అధికారులు స్పందించి 110 మంది మున్సిపల్ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ చెల్లించాలని లేనియెడల దిశల వారి ఆందోళన నిర్వహించి అందరి కార్మికుల సహకారంతో సమ్మె కైనా సిద్ధమవుతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో గంధమల్ల సునీత, గోవుల విజయ, కుంచెం మహేష్, సుంకరబోయిన యాదయ్య, జ్యోతి ,పార్వతమ్మ, రాణి, పరుశరాములు, తిరుమలేశ్వరి, ముత్తమ్మ ,కత్తుల నరసింహ తదితరులు పాల్గొన్నారు

# భారత దేశ కీర్తి ప్రతిష్టలకు ఆచరించే సంస్కృతి సాంప్రదాయాలే నిలయాలు

## పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

## వాల్మీకి ఆవాసానికి అన్ని విధాల సహాయ సహకారాలు

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: మార్చి 10:ప్రపంచ దేశాలలో భారత దేశ గుర్తింపు కీర్తి ప్రతిష్టకు కారణం మనం ఆచరించే సంస్కృతి సాంప్రదాయాలేనని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు సేవా భారతి ఆధ్వర్యంలో గత 32 సంవత్సరాలుగా జగిత్యాల పట్టణంలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాస విద్యాలయాన్ని పట్టదభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆదివారం సందర్శించారు ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్ప వని ఏ దేశం వెళ్లినప్పటికీ మన హిందూ సంస్కృతి సాంప్రదాయాలను మరవకుండా పొగడరా నీ తల్లి భూమి భారతిని అన్న విధంగా ఉండాలని సూచించారు భారతీయ సంస్కృతి అంటే లౌకిక వాదానికి పుట్టినిల్లు అని తెలిపారు. భారత దేశ కీర్తి ప్రతిష్టలు మనం ఆచరించే సంస్కృతి సాంప్రదాయాల్లోనే ఉన్నాయని తెలిపారు దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు ప్రాణత్యాగం చేశారని ఆ స్వాతంత్రాన్ని కాపాడుకోవడంతో పాటు మన సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగింపజేసేలా ఇలాంటి ఆవాస విద్యాలయాలు కృషి చేయడం అభినందనీయమన్నారు సుదీర్ఘ ప్రజా జీవితం గడిపిన తాను విద్యార్థి దశలో కాంగ్రెస్ పార్టీ ఆలోచన విధానాలను విభేదించేవాడినని తెలిపారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా కూడా పనిచేశానని చెప్పుకొచ్చారు తాను రాజకీయ జీవితం ప్రారంభించిన 1981 లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ఇండిపెండెంట్ గానే పోటీ చేసి మల్యాల సమితి అధ్యక్షుడిగా గెలుపొందానని తెలిపారు అనంతరం తెలుగుదేశం పార్టీలో చేరి శాసనసభ్యునిగా మంత్రిగా పని చేశానన్నారు. ఎన్టీ రామారావును విభేదించిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరాల్సి వచ్చిందని తెలిపారు. దేశ విభజనకు మూలమైన ఖలిస్తాన్ ఉద్యమాన్ని అణిచివేసి, దేశ సమగ్రతను కాపాడడం కోసం అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ప్రాణాలు అర్పించిందన్నారు. ఆపరేషన్ బ్లూ స్టార్ నిర్వహించడం ద్వారా జరిగే పరిణామాలు తెలిసినప్పటికీ దేశ సమగ్రత కోసం దేశాన్ని ఒక్కటిగా ఉంచడం కోసం తన ప్రాణాలు సైతం లెక్కచేయని ఇందిరా గాంధీ అంటే తనకు అభిమానం ఏర్పడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని వివరించారు ఎన్నో పార్టీలను తన రాజకీయ జీవితంలో చూశానని తాను ఏ పార్టీలో కొనసాగినప్పటికీ ప్రజాసేవయే ప్రధానంగా పనిచేస్తున్నానని తెలిపారు పార్టీలకతీతంగా ప్రజాసేవ చేయడం తన బాధ్యతగా అభివర్ణించారు ప్రజా ప్రతినిధులు కుల సంఘాలను ఆకర్షించడం కోసం తమ నిధులను కేటాయించడం సర్వసాధారణమైనదేనని అయితే కుల, మతాలకతీతంగా విద్యార్థులను తీర్చిదిద్దే ఇలాంటి సేవా



కార్యక్రమాలకు నిధులు కేటాయించడం ఆనందదాయకంగా ఉంటుందన్నారు క్రమశిక్షణతో ఉత్తమ విద్య బోధన అందిస్తూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ దేశ భవిష్యత్తుకు తోడ్పడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న వాల్మీకి ఆవాసానికి గతంలో రు.5 లక్షలు కేటాయించానని దీనికి తోడు మరో 10 లక్షలు ఆవాస నిర్మాణానికి కేటాయిస్తున్నట్లు జీవన్ రెడ్డి ప్రకటించారు గతంలో తాను మంత్రిగా పనిచేసినప్పుడు సిరిసిల్ల జిల్లాలోని కోరెం గ్రామానికి చెందిన ఒక నిరుపేద నిరాశ్రయ కుటుంబానికి స్వయంగా ఇల్లు కట్టించిన విషయాన్ని గుర్తు చేస్తూ ఇది తన ప్రజా జీవితంలో గుర్తుండిపోయే సంఘటనగా నిలిచిపోతుందన్నారు తాను ఆర్థిక సహాయం చేసి ఇల్లు కట్టించిన ఆ కుటుంబానికి చెందిన వికలాంగ దంపతుల కుమారుడు అరవింద్ వాల్మీకి ఆవాసంలోనే చదువుతున్న విషయాన్ని తెలుసుకొని ఆ విద్యార్థిని ఆశీర్వదించారు నిరుపేద విద్యార్థులకు గతంలో ఎలాంటి సౌకర్యాలు లేకుండా విద్య కొనసాగేదని సేవా భారతి లాంటి సంస్థల ద్వారా ఇలాంటి ఆవాసాలు ఏర్పరిచి ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నాయని వీటిని చక్కగా ఉపయోగించుకొని విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగడమే కాకుండా భవిష్యత్తులో భారతదేశాన్ని అగ్రరాజ్యంగా తీర్చిదిద్దేలా కృషిచేయాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గిరి నాగభూషణం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్ ఆవాస భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ భీమనాతిని శంకర్ ఆవాస అధ్యక్ష, కార్యదర్శులు జిడిగే పురుషోత్తం నందెల్లి మదన్ మోహన్ రావు మల్లారెడ్డి శ్రీనివాస్ టీవీ సూర్యం అశోకరావు సంపూర్ణ చారి మదుకర్ కైలాసం డాక్టర్ ధనుంజయ లక్ష్మీనారాయణ మల్లేశం సుబ్రహ్మణ్యం సిపెల్లి రవీందర్ నరేందర్ రావు రాజశేఖర్, సురేష్ తో పాటు ఆవాస ప్రముఖ్ సుద్దాల మల్లేశం తదితరులు ఉన్నారు



# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: మార్చి 10 మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారుఅంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని టవర్ సర్కిల్ వద్ద మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ బైక్ ర్యాలీ ని ప్రారంభించి కొత్త బస్టాండ్ పాతబస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారుఈసందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఆకాశమే హద్దుగా మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని సమాజంలో తమకంటూ ఓ ప్రత్యేకత హోదాను గుర్తింపును తెచ్చుకుంటున్నారని అన్నారు కీలక పదవుల్లోనూ రాణిస్తున్నారని రాజకీయంగానూ తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారని అన్నారు మున్సిపల్ చైర్పర్సన్ జ్యోతి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ధీటుగా రాణిస్తున్నారన్నారు మహిళలు ధైర్యంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు దేశ స్థితిగతులు మార్చడంలో మహిళలు ప్రముఖ ప్రాత పోషిస్తున్నారని ఆమె పేర్కొన్నారు రాణి రుద్రమాదేవి వీరనారి ఝాన్సీలక్ష్మిభాయి వంటి మహనీయులు కనబడుతారని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీరోచిత ఉద్యమాన్ని నడిపించిన మల్లు స్వరాజ్యమూ ఇప్పటి తరానికి ఆదర్శప్రాయమని జ్యోతి అన్నారు అంతరిక్షం వరకు దూసుకుపోయి తన జీవితాన్ని జాతికి అంకితం చేసిన కల్పనాచావ్లా అంధురాలైనప్పటికీ మహిళల అభ్యున్నతికై పోరాడిన హెలెన్కెల్లర్ కూడా ఒక దీర వనితేనని చెప్పారుఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాటిపర్తి విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ పిప్పరి అనిత మహిళలు పాల్గొన్నారు



## జిల్లా రైస్ మిల్ డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అన్వర్ అన్వర్

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, మార్చి 10.

జగిత్యాల జిల్లా రైస్ మిల్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కోరుట్లపాటన చెందిన 21వ వార్డు కౌన్సిలర్ ఎండి అన్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఆదివారం సమావేశమైన సభ్యులు అన్వర్ను ఇతర కార్యవర్గాన్ని అగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా అన్నగారు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో రైస్ మిల్ డ్రైవర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తానన్నారు నాపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికీ రుణపడి సేవలందిస్తానని అన్నారు. ఉపాధ్యక్షుడిగా ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా ఖలీల్, కోశాధికారిగా రఫి ఎన్నికయ్యారు.

## హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన అంజి బాబుకు బ్యాడ్జి అలంకరిస్తున్న వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి



ఎల్బీనగర్ ,9 మార్చి రాచకొండ కమిషనరేట్ పరిధిలోని వనస్థలిపురం ఏసీపి కార్యాలయంలో కానిస్టేబుల్ గా పని చేస్తున్న అంజి బాబు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందారు. తన కార్యాలయంలో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన అంజి బాబుకు వనస్థలిపురం ఏసీబీ కాశిరెడ్డి పదోన్నతి బ్యాడ్జిని బహూకరించారు. ఈ సందర్భంగా అంజిబాబును ఏసీబీ కాశిరెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించి శాంతి భద్రతల పరిరక్షణ కోసం మరింత పటిష్టంగా పనిచేసే మరిన్ని పదవులు పొందాలని అభినందించారు.

## విద్యతోనే మహిళా సాధికారత.. బిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే చదువు నేర్చుకోవడానికి, నేర్పడానికి అనేక ఆటంకాలను, అవరోధాలను, దాడులను, ఎదుర్కొని బాలికలకు విద్యను బోధించారని గుర్తు చేశారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని మహిళలు విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు. సావిత్రిబాయి పూలే మహిళలు విద్యావంతులు కావడానికి ఎన్నో అవరోధాలు ఎదుర్కొని విద్యాబాటను వేశారన్నారు. నేటి సమాజంలో మహిళలే విద్యలో ముందంజలో ఉన్నారని అన్నారు మహిళలు ఎన్ని ఆటంకాలు ఎదురైనా విద్యను అభ్యసించాలని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్





# తుమ్మలూరు గ్రామంలో సంవత్సరం గడుస్తున్నా పూర్తి కానీ రోడ్డు పనులు

### తుమ్మలూరు గ్రామ యువకుల ఆధ్వర్యంలో శ్రీశైలంద

### హైవే రోడ్డు మార్గం దిగ్బధం చేసి నిరసన తెలిపిన గ్రామస్తులు

### ప్రభుత్వ అధికారులు, కాంట్రాక్టర్, ప్రజాప్రతినిధులు నుండి స్పందన కరువు

### దేవుడినే నమ్ముకోవాలని యోచించి గ్రామ

### దేవతలు పోతలింగన్న, బొడ్రాయికి వినతి పత్రం అందచేత

మహేశ్వరం ప్రతినిధి వార్త మిర్రర్ మార్చ్ 10 : శ్రీశైలం హైవే మార్గం నుండి మహేశ్వరం వరకు తుమ్మలూరు గ్రామం మీదుగా రోడ్డు నిర్మించాటానికి గత ప్రభుత్వంలో అనుమతులు పొంది పనులు ప్రారంభించి సంవత్సరం గడుస్తున్నా ఇంకా కూడా కేవలం మట్టి పోరిచి, కంకర పరిచి అసంపూర్ణంగా వదేలేసారు.ఈ సంవత్సర కాలంలో చాలా ఆక్సిడెంట్స్ కూడా అయ్యాయి.. ఎంతో మంది గాయపడి ఇప్పటికి ఆస్పత్రులలో చికిత్స పొందుతున్నారు.అవసరానికి మించి రోడ్డు ఎత్తుని పెంచటం వలన ఇప్పటికే చాలా వాహనాలు రోడ్డు పైనుండి పక్కన ఉన్న పంటపోలలో పడిపోవడంతో అనేక మంది వాహన దారులు గాయలాపాలు అయ్యారు.ఈ రోడ్డు వేసే కాంట్రాక్టర్ తన స్వలాభం కోసం మట్టి ఎక్కువగా పోసి ప్రభుత్వం నుండి అధిక బిల్లు పొందేవిదంగా రోడ్డు ఎత్తుని పెంచాడని..శ్రీశైలం హైవే కూడా ఇంత ఎత్తు లేదు కానీ గ్రామానికి వెళ్లే రోడ్డు ఎత్తుని పెంచి ఒక చెరువు కట్టాలాగా చేసి ఈ రోడ్డు పైనుండి క్రిందపడి గాయాల పాలు అయ్యేలా చేస్తున్నారని గ్రామస్థులు వాపోయారు.విద్యా ఉపాధి అవసరాల నిమిత్తం హైదరాబాద్, ఇతర ప్రాంతాలకి వెళ్లే విద్యార్థులు, వ్యాపారస్థులు, రైతులు ఈ రోడ్డు పైన ప్రయాణం చేయాలి అంటే అవస్థలు ఎదుర్కొంటునామని.ఈ అద్వానా స్థితిలో ఉన్న రోడ్డు వల్ల వారానికి ఒకసారి బండ్లని షెడ్డులకి తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని.అలాగే ఈ ఆద్వాన్నా పరిస్థితిలో ఉన్న రోడ్డు వల్ల నిత్యం ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ అధికారులని, ప్రజాప్రతినిధులని ఎన్ని సార్లు ఈ రోడ్డు పరిస్థితి గురించి విన్నవించిన ఎలాంటి స్పందన లేదన్నారు.ప్రభుత్వాలు మారుతున్న, అధికారులు మారుతున్న మా గ్రామానికి వెళ్లే రోడ్డు పరిస్థితిని పట్టించుకునే వాళ్ళు మాత్రం కరువయ్యారని తుమ్మలూరు గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికి అధికారుల నుండి, రోడ్డు కాంట్రాక్టర్ నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో గ్రామ యువకులు, గ్రామ ప్రజలు అందరూ ముందుకు వచ్చి గ్రామ దేవతకి వినతి పత్రం ఇచ్చి, శ్రీశైలం హైవే మీద రోడ్డు దిగ్బదం చేసి నిరసన కార్యక్రమం చేపట్టిన గ్రామస్తులు



# మహిళలకు పెద్ద పీట వేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే చీఫ్ విప్ అడ్లూరి లక్ష్మణ్

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: మార్చి 10:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్స్ లో ఆదివారం రోజున జిల్లా మహిళ కాంగ్రెస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన నారి న్యాయ సమ్మాన్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేసి అన్నీ రంగాల్లో సముచిత స్థానం కల్పించడం అభినంధనీయం మనిమహిళ అభ్యున్నతి ఏకాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణం అమలు చేయడం జరిగిందనిరాష్ట్ర మహిళ సోదరీమణులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు



# పాడి రైతుల సంక్షేమమే నార్ముల్ మదర్ డైరీ లక్ష్యం..... డైరెక్టర్ రచ్చ. లక్ష్మీనరసింహారెడ్డి

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి. పాడి రైతుల సంక్షేమమే లక్ష్యంగా నార్ముల్ మదర్ డైరీ ముందుకు సాగుతోందని, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ. లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. ఆదివారం రోజున పాటిమట్ల పాల సంఘంలో,బి. ఐలయ్య అనే పాడిరైతు మరణించగా అతని భార్య మీనమ్మకు నార్మల్ మదర్ డైరీ యూనియన్ తరపున 10000/రూపాయల ,ఆర్థిక సహాయాన్ని అందజేశారు .ఈ సందర్భంగా లక్ష్మీ నరసింహ రెడ్డి మాట్లాడుతూ గతంలో పాడి రైతు మరణిస్తే యూనియన్ తరపున ఇచ్చే ఆర్థిక సహాయాన్ని ఐదువేల నుండి పదివేల రూపాయలకు పెంచామని తెలిపారు.పాడి రైతులు సహకార సంఘాలకు మాత్రమే పాలు సరఫరా చేయాలని , ప్రైవేటు డైరీలు రేటు విషయంలో అరకొర వ్యత్యాసం చూపిస్తూ, వెన్న శాతం నమోదు, మరియు పాల బిల్లు చెల్లింపుల్లో పాడి రైతులకు నష్టాన్ని కలిగిస్తారని ,ఆ విషయాన్ని రైతులంతా గమనించి ,మన యూనియన్ కు మాత్రమే పాలు సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు బి నర్సిరెడ్డి, రఘుపతి రెడ్డి,ఎం. రాధాకిశన్ రెడ్డి వేతన కార్యదర్శి, ఎం విజయ్ రెడ్డి, సూపర్వైజర్ జే.శ్రీనివాస్, పాడి రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరవీరుల కుటుంబాల మద్దతుతో భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా పోటీ

## తెలంగాణ బతుకమ్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కందాడి మణిపాల్ రెడ్డి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి తెలంగాణ బతుకమ్మ పార్టీ తెలంగాణ అమరవీరుల కుటుంబాల మద్దతుతో భువనగిరి పార్లమెంట్ బరిలో దిగుతామని తెలిపారు కందాడి మణిపాల్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలర్పించిన అమరుల కుటుంబాలకు బిఆర్ఎస్ కాంగ్రెస్ చేసింది ఏమీ లేదని అన్నారు గత ప్రభుత్వం అమరవీరుల కుటుంబాలను ఆదుకుంటామని కాలయాపన చేస్తూ చేస్తూ 10 ఏండ్లు గడిచిందని అన్నారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే పాట పాడుతుందని అన్నారు అదే తెలంగాణ అమరుల కుటుంబాల మద్దతుతో భువనగిరి పార్లమెంటు నుంచి తెలంగాణ బతుకమ్మ పార్టీ అభ్యర్థిగా కందాడి మణిపాల్ రెడ్డి అనే నేను రంగంలో ఉంటానని తెలిపారు అమరుల కుటుంబాలు, రైతులు ,నిరుద్యోగులు, యువతి యువకుల మద్దతుతో భువనగిరి ఖిల్లాపై బతుకమ్మ పార్టీ జెండా ఎగరవేరుస్తానని తెలిపారు కందాడి మణిపాల్ రెడ్డి

# నరకప్రాయంగా తుమ్మలూరు రోడ్డు ప్రయాణం

### సంవత్సరం గడుస్తున్నా పూర్తీ కానీ రోడ్డు పనులు

### రోజుకో టక్కర్ అయ్యి ప్రజల ప్రాణాలు

### పోతున్న పట్టించుకోని ప్రజాప్రతినిధులు అధికారులు

### ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తుమ్మలూరు గ్రామ ప్రజలు



తుమ్మలూరు ప్రతినిధి వార్త మిర్రర్ మార్చ్ 10 : మహేశ్వరం నియోజకవర్గం శ్రీశైలం హైవే మార్గం నుండి మహేశ్వరం వరకు తుమ్మలూరు గ్రామం మీదుగా రోడ్డు నిర్మించడానికి గత ప్రభుత్వంలో అనుమతులు పొంది పనులు ప్రారంభించి సంవత్సరం గడుస్తున్న ఇప్పటికి కేవలం మట్టి కంకరపర్చి అసంపూర్ణంగా వదిలేశారు దీంతో రోజుకో యాక్సిడెంట్ జరుగుతుందని తుమ్ములురూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజల ప్రాణాలు పోతున్న అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోవడంలేదని వాపోతున్నారు.ఈ సంవత్సర కాలంలో ఇప్పటికే చాలా ఆక్సిడెంట్స్ కూడా అయ్యాయని ఎంతోమంది గాయపడి ఇప్పటికే ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారని చెబుతున్నారు అవసరానికి మించి రోడ్డు ఎత్తుని పెంచడం వలన ఇప్పటికే చాలా వాహనాలు రోడ్డుపై నుండి పక్కన ఉన్న పంట పొలాలో పడిపోవడంతో అనేకమంది వాహనదారులు గాయాల పాలయ్యారు ఈ రోడ్డు వేసె కాంట్రాక్టర్ తన స్వలాభం కోసం మట్టి ఎక్కువగా పోసి ప్రభుత్వం నుండి అధిక బిల్లు పొందే విధంగా రోడ్డు ఎత్తుని పెంచాడని శ్రీశైలం హైవే కూడా ఇంత ఎత్తులేదు కానీ గ్రామానికి వెళ్లే రోడ్డు ఎత్తును పెంచి ఒక చెరువు కట్ట లాగా చేసి ఈ రోడ్డుపై నుండి క్రిందపడి గాయాలు పాలు అయ్యేలా చేస్తున్నారని గ్రామస్తులు వాపోయారు.ప్రభుత్వ అధికారులని ప్రజాప్రతినిదులని ఎన్నిసార్లు రోడ్డు పరిస్థితి గురించి విన్నవించిన ఎలాంటి స్పందన లేదన్నారు.ప్రభుత్వాలు మారుతున్న అధికారులు మారుతున్న మా గ్రామానికి వెళ్లే రోడ్డు పరిస్థితిని పట్టించుకునే వారు మాత్రం కరువయ్యారని తుమ్మలూరు గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఓట్ల ముందు ఇచ్చిన మాట ఎటూపాయే సబితమ్మ గారు రోజుకో టక్కరి ప్రాణాలు పోతున్న నీకు పట్టదా అని ఎమ్మెల్యేను నిలదీస్తున్నారు కనీసం ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండటానికి ఈ రోడ్డు ఎత్తుని తగ్గించి త్వరగా రోడ్డు పనులు పూర్తి చేయాలని లేని యెడల గ్రామ ప్రజలంతా కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

# వర్తక సంఘం అభివృద్ధికి కృషిచేస్తా



వలిగొండ వార్త మిర్రర్ మార్చి 10యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని వాణిజ్యవ్యాపారసంస్థల యజమానుల సంఘం అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని శివనాదుల రమేష్ గుప్తాఅన్నారు. ఆదివారంమండలకేంద్రంలో వ్యాపార సంస్థల యజమానులు స్థానిక దేవి శ్రీ గార్డెన్ లో సంఘం సభ్యులు సమావేశం నిర్వహించి సంఘం నూతన అధ్యక్షునిగా శివనాదుల రమేష్ గుప్తా,ఉపాధ్యక్షునిగా పన్నీరుసత్యనారాయణ,ప్రధాన కార్యదర్శిగా బెలిద శ్రీనివాస్ గుప్తా, కోశాధికారిగా చిలుముల రాంరెడ్డి, మరికొంత మంది కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగాఎన్నుకున్నారు.ఈ సందర్భముగా ఆయనమాట్లాడుతూ సంఘం అభివృద్ధికి సభ్యుల సహకారంతో కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో యాస నర్సిరెడ్డి,గంజి నారాయణ,మొలుగు నర్సయ్య గుప్తా, ములుపోజు చంద్ర మౌళి,లింగ స్వామి, దేవాలయం డాక్టర్ యాదగిరి, గణేష్,అమరెందర్ గుప్తా,ఎస్ కె షెరీఫ్ పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంబరాలలో పాల్గొన్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. మహేశ్వరం వార్త మిర్రర్ మార్చ్ 10 : మహిళా సోదరీమణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ నంది హిల్స్ లో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో భాగంగా సంబరాల్లో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా మహిళా అభివృద్ధికి తోడ్పడాలని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.



# ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి ఉద్యమకారుల ఫోరం

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 10

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం,సమైక్య పాలకుల చేతిలో కేసులపాలై అనేక బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణలో నేటి వరకుఉద్యమకారులకు న్యాయం జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు న్యాయం చేసి గుర్తింపు కార్డు ఇవ్వాలని వలిగొండ మండల తెలంగాణఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్,ప్రధాన కార్యదర్శి,బొడిగె సుదర్శన్ ఆదివారం విలేకరులసమావేశంలో మాట్లాడుతూ అన్నారు.అనేక త్యాగాలతో బలిదానాలతోటి వచ్చిన తెలంగాణలో ఉద్యమకారులకు అమరుల కుటుంబాలకు న్యాయం జరగలేదనిఅందుకేఉద్యమకారులు గత ప్రభుత్వాన్ని బండకేసి కొట్టారని కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి ప్రభుత్వ ఏర్పాటులో కీలకపాత్ర వహించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి న్యాయం చేయాలని వారు కోరారు.ఈ సమావేశంలో మల్లం వెంకటేశం,గంధ మల్లమల్లమ్మ,మంటి రమేష్,ఐటిపాముల పుష్ప,కదిరెనిస్వామి మట్టి లింగం మంటి. శంకర్,తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాలో రానించాలి
# డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ మార్చి 10... మహిళలు సామాజిక, సాంస్కృతిక, రాజాకీయ రంగాలో విజయవంతంగా ముందుకెళ్లాలని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి పేర్కొన్నారు. తార్నాకలోని తెలంగాణ వంజరి సఘం రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం వంజరి మహిళా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ మహిళలు సావిత్రి బాయి పూలేను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఆదర్శంగా నిలువాలని సూచించారు. ఓర్పు సహనానికి మారుపేరు మహిళలన్నారు. అనంతరం వంజరి సంఘరాష్ట్ర అధ్యక్షులు కాలేరు నరేందర్, ప్రధాన కార్యదర్శి కందారి వెంకటేశం, కోశాధికారి కాలేరు అమరెందర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వంజరి కులస్థుల సంక్షేమం, అభివృద్ధి కోసం సంఘం ఎన్నో కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఈ సందర్భంగా మహిళలు సాంస్కృతిక, ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి డిప్యూటీ మేయర్ బహుమతులను అందజేశారు. వివిద రంగాల్లో ప్రతిభకనవర్చిన మహిళలను డిప్యూటీ మేయర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు వంజరి ముత్తయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ కరిపె ప్రవీణ్, రాజు, మహిళా కమిటీ సభ్యురాలు బెండె అనురాధ, బొగ్గుల సునిత, దాత్రిక సాయి రజిని, ఆరెగీత, సల్వేరు దేవిక, నీలి విజయలక్ష్మి, గాయరు శోభతో పాటు పలువురు పాల్గొన్నారు.

# భక్తి మార్గంలో ఆరోగ్యం పెంచే రంజాన్ మాసం

## - దక్షిణ నియోజక వర్గం నేత సీతంరాజు సుధాకర్




విశాఖ పట్నం:వార్త మిర్రర్ నగరం లోని జగదాంబ జంక్షన్ దరి డండు బజార్ వద్ద ఏర్పాటు చేసిన దిల్ సే హైదరాబాద్ హలీం షాప్ ను దక్షిణ నియోజక వర్గం సీనియర్ నేత సీతంరాజు సుధాకర్ ఆదివారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గత 13 ఏళ్లుగా హలీం షాప్ నిర్వహణ చేస్తున్నారు అన్నారు. ముస్లింలకు పవిత్రమైన మాసం రంజాన్ అన్నారు. ప్రపంచంలో సైన్స్ అభివృద్ధి చెందని రోజుల్లో ముస్లిం మత పెద్దలు నమాజ్, సాయంత్రం ఆహారం, భక్తి మార్గంలో ఆరోగ్యం పెంచే అలవాట్లు చేశారు అని కొనియాడారు. ముస్లిం సోదరులు సంపాదనలో కొంత భాగం పేదలకు దానాలు చేయడంఆనవాయితీగా వస్తుంది అన్నారు. స్థానిక 29 వార్డుకార్పొరేటర్ ఉరికూటి నారాయణ రావు మాట్లాడుతూ, తన వార్డులో హలీం సెంటర్ ఏర్పాటు చేయడం సంతోష కరం అన్నారు. పౌష్ఠికాహారం అందజేసే క్రమంలో రంజాన్ మాసం లో హలీం సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.హలీం సెంటర్ నిర్వాహకుడు జుబేర్ మాట్లాడుతూ, రంజాన్ మాసంలో కుల మతాలకు అతీతంగా హలీం సెంటర్ నిర్వహణఅందుబాటు ధరల్లో నాణ్యత కలిగిన ఆహారంఅందజేస్తున్నము అని తెలిపారు. విశాఖలో తాము ఏటా హలీం సెంటర్ ఏర్పాటు చేస్తున్నాము అని గుర్తు చేశారు. ఇక్కడ మటన్ హలీం ఫ్యామిలీ ప్యాక్ రూ.600, స్మాల్ రూ.180, మీడియం రూ.350 వుంటుంది అన్నారు. అలాగే, చికెన్ హలీమ్ ఫ్యామిలీ ప్యాక్ రూ.350, స్మాల్ రూ.120, మీడియం రూ.200 వుంటుందని తెలిపారు. ఇక కద్దూ ఖీర్ రూ.50, హైదరాబాదీ మటన్ మరగ్ రూ.400 చార్జి చేస్తున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 53 వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ, 42 వార్డు కార్పొరేటర్ ఆళ్ళ లీలావతి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# సావిత్రిబాయి పూలే 127 వర్ధంతి వేడుకలు

గాజువాక వార్త మిర్రర్ టి ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ పల్లా చిన్న తల్లి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 127 వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి. మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య. ముఖ్య అతిథులుగా విచ్చేసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశి రెడ్డి. 73 వార్డ్ కార్పొరేటర్ భూపతి రాజు సుజాత. మార్టపూడి పరదేశి. గంగులూరి రోజా రాణి. గొందేసి శ్రీనివాస్ రెడ్డి ( బుజ్జి). మంత్రి శంకర్ నారాయణ. 64 వ వార్డు వైసిపి ఇన్చార్జి ధర్మాల శ్రీను ఈగలపాటి యువ శ్రీ. ప్రమీల. భోగాది సన్నీ. కోమటి శ్రీను. బొడ్డ గోవిందు వాడపల్లి రామచంద్ర రావు. గొందేసి మహేష్ రెడ్డి.శిరీష.బ్రహ్మయ్య. కటికిన కల్పన. కరణం లక్ష్మి. కనక. జుత్తు లక్ష్మి. దుర్గమ్మ. అన్నపూర్ణ. రమాదేవి. గృహ సారధిలో వార్డు కరీంనగర్ వార్డ్ ఇన్చార్జిలు మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అభిమాన హీరోని చూసేందుకు ఎయిర్ పోర్టుకు పోటెత్తిన ఫ్యాన్స్

విశాఖలో వార్త మిర్రర్ స్టైలిష్ స్టార్ అల్లు ఆర్జున్. పుష్ప రాజ్ నినాదాలతో హెూరు. వైజాగ్ లో కొద్దిరోజుల పాటు సినిమా షూటింగ్ లో పాల్గొనున్న అల్లు అర్జున్.



# మాదాపూర్, జోగన్ పల్లి గ్రామాల్లో గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, మార్చి 10 ఆరు గ్యారంటీల అమల్లో ముందడుగు.కరెంట్ భారం ఇక చెల్లు పేదవారి ఇంట ఆనందం హరివిల్లు..తెలంగాణలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఫిబ్రవరి 27వ తేదీన 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందించే గృహజ్యోతి పథకం కు శ్రీకారం చుట్టిన సంగతి అందరికీ తెలిసిందే, ఈ పథకం ప్రయోజనాలు ఈనెల నుంచి అమల్లోకి వచ్చాయి. గృహ జ్యోతి పథకం కింద మండల వ్యాప్తంగా అర్హులైన విద్యుత్ వినియోదారులకు విద్యుత్ పంపిణీ సంస్థలు జీరో బిల్లులు జారీ చేస్తున్నాయి. మీటర్ రీడింగ్ లో తీసుకున్న సిబ్బంది 200 యూనిట్లు లోపు విద్యుత్ వినియోగించిన అర్హులకు గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లులను అందజేస్తున్నారు. జీరో బిల్లులు అందుకున్న వినియోదారులు ఎలాంటి బిల్లును చెల్లించాల్సిన అవసరం లేదు. కోరుట్ల మండల జోగన్ పల్లి గ్రామంలో 200 యూనిట్ల లోపు వినియోగించిన ఓ వినియోదారుడికి బిల్లు 223 రూపాయలు వచ్చింది, ఆ మొత్తం స్థానంలో జీరో బిల్లును జారీ చేశారు. బిల్లు చిట్టిలలో గృహజ్యోతి సబ్సిడీ కింద ఆ మొత్తాన్ని మైనస్ చేస్తున్నారు. మాదాపూర్ ఎంపీటీసీ చేపూరి కృష్ణారెడ్డి, బిట్కు సహదేవ్ మాట్లాడుతూ మరికొద్ది రోజుల్లోనే మండల వ్యాప్తంగా విస్తరిస్తుందని చెప్పారు. అయితే గృహజ్యోతి స్కీమ్ కింద విద్యుత్ వినియోదారులకు అందిస్తున్న సబ్సిడీ వ్యయాన్ని కవర్ చేయడానికి డిస్కమ్ లు ప్రతినెల సబ్సిడీని తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రెండో రోజే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంచింది ఇక తాజాగా ఫిబ్రవరి 27న రూ. 500 కే గ్యాస్ సిలిండర్, పేద మధ్యతరగతి కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమల్లోకి తీసుకొవచ్చింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాము ఇచ్చిన మాటను నిలబెట్టుకొని ఆరు గ్యారంటీలను నమ్మి ప్రజలు తమకు ఓటు వేశారని, తాము ఇచ్చిన హామీలకు తప్పకుండా నెరవేరుస్తామని ఆయన అన్నారు. విపక్షాలు ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన తమ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని గ్రామ శాఖ అధ్యక్షుడు బిట్కు సహదేవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో, కోరుట్ల నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మైపాల్ రెడ్డి, గంగాధర్, హరీష్, ముత్యపు శేఖర్, బోయిని రమేష్, ఇంద్రాల అశోక్, తేలు రాజుకుమార్, తేలు శ్రీను, ఎంపీటీసీ చేపూరి కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ పడాల లచ్చన్న, పి ఏ సి ఎస్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం మల్లారెడ్డి, విద్యుత్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# మహిళావికలాంగులకు కుటీర పరిశ్రమ ఏర్పాటు చేయాలి

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 10యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా విభాగం జిల్లా సదస్సు జరిగింది.ఎన్ పి ఆర్ డి జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత ఎన్ పి ఆర్ డిజిల్లాఅధ్యక్షులుస్వరూపంగా ప్రకాష్ జిల్లా ప్రధాన కార్యదర్శి వనంఉపేందర్,మహిళా విభాగం సమావేశం అనంతరం వారు మాట్లాడుతూ మహిళా వికలాంగుల పట్ల వివక్షత,వేధింపులు కొనసాగుతున్నాయని వాటిని అరికట్టెందుకు ప్రభుత్వాలు ఎందుకు కృషి చేయడం లేదని ప్రశ్నించారు,మహిళా వికలాంగులకు స్వయం ఉపాధి కోసం కూటిర పరిశ్రమలు ఏర్పాటు చేయాలని చదువుకొని ఉన్న మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మహిళా వికలాంగులకు చదువు ఉన్నా లేకున్నా స్కూటీలను వెంటనే గవర్నమెంట్ గుర్తించి ఇవ్వాలనిఅన్నారు.మహిళా వికలాంగుల సాధికారత కోసం ఉద్యమలు చేస్తామని అన్నారు.మార్చి 23,24తేదీల్లో హైదరాబాద్ లో జరుగుతున్న మహిళా వికలాంగుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని అన్నారు. అనంతరంమహిళా జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఎన్ పి ఆర్ డి మహిళా భువనగిరి జిల్లా కన్వీనర్ గా కొత్త లలిత కో కన్వీనర్లు బర్ల పార్వతి గ్యార సరిత కొండాపురం మనోహరన్ని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బర్ల పార్వతి గ్యార సరిత కొండాపురం మనోహర ఎదురుగట్ల కొమరమ్మ ఎదురుగట్ల శ్రావణి నిర్మల ఎండి సుల్తాన్ రేణుక ఎదురుగట్ల అంజమ్మ పాల్గొన్నారు.




# మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు వెంటనే విరమిచ్చుకోవాలి : టిఆర్టిఎఫ్ అధ్యక్షులు కొమ్ము లోకేశ్వర్

రంగారెడ్డి : శంకర్పల్లి :మార్చ్ 10: (వార్త మిర్రర్ న్యూస్ ): ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాకతీయ యూనివర్సిటీ ఎస్ డి ఎల్ సి భవనంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ ఆర్టిఎఫ్ మొదటి కార్యవర్గ సమావేశము జరిగింది ఇట్టి సమావేశానికి రంగారెడ్డి జిల్లా నుంచి మీటింగ్కు భారీ ఎత్తున సమావేశానికి హాజరైన సభ్యులు మరియు టిఆర్టిఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొమ్ము లోకేశ్వర్ ప్రధాన కార్యదర్శి కుశాల్ జామ మరియు టీ నర్సింలు మండల అధ్యక్షుడు శంకర్పల్లి అదేవిధంగా వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ అఫ్జల్ గార్లు రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి వెళ్లడం జరిగింది సమావేశంలో లోకేశ్వర్ సార్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్నటువంటి మూడు డీజీలను విడుదల చేయాలని పిఆర్సి 40 శాతం ఫిట్మెంట్ ఇవ్వాలని చెప్పి తెలియజేయడం జరిగింది మొన్న మాట్లాడినటువంటి మాజీ మంత్రివర్యులు హరీష్ రావు ఉద్యోగులకు రైతులకు చిచ్చుపెట్టేటటువంటి వాక్యాలు చేయడం సరికాదని చెప్పడం జరిగింది రైతుబంధు వేయడానికి అమౌంట్ టీచర్ల యొక్క జీతాలు ఆపి రైతు బంధు వేయొచ్చు కదా ఉద్యోగులు ఏసీ రూములలో కూర్చునే వాళ్లకు నేల మొదటి రోజే ఎందుకు జీతాలు వేయాలని ఉద్యోగాలకు జీతాలు జీతాలు ఆపి రైతుబంధు చేయొచ్చు కదా అని మాజీ మంత్రివర్యులు హరీష్ రావు పేర్కొన్నటువంటి వ్యాఖ్యలను టిఆర్పిఎఫ్ రంగారెడ్డి జిల్లా పక్షాన ఖండిస్తున్నాము అని కుషాల్ గారి పేర్కొన్నారు



# సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త : మోకిలా ఎస్సై కోటేశ్వరరావు

శంకర్పల్లి :మార్చ్ 10(వార్త మిర్రర్ న్యూస్ ):మండల పరిధిలోని కొండాకల్ గ్రామంలో ఆదివారం మోకిలా ఎస్సై కోటేశ్వరరావు మాట్లాడుతూ మొబైల్ ఫోన్ వాడుతున్న ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని సైబర్ నేరాల బారినపడి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. సైబర్ నేరగాళ్లు అపరిచితుడు నెంబర్తో ఫోన్ చేసి బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రస్తుత కాలంలో యువకులు అత్యాశకు పోయి సైబర్ నేరాల బారిన పడుతున్నారు. అందుకుగాను ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు.



## సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళి
## సావిత్రిబాయి పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలి
## పల్లగొర్ల మోదీరాందేవ్

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 10 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కస్తూరి పాఠశాలలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా విద్యార్థులు అందరూ కలిసి పూలమాల వేసి ఘనంగానివాళులర్పించారు అనంతరం సభను ఉద్దేశించి బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ మాట్లాడుతూ స్త్రీల చదువు కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయి పూలే దోపిడీ పీడన వివక్షకు గురవుతున్న కాలంలో చదువుతో వెలుగులు తెచ్చిన పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలి సమాజంలో అసమానతలు మీద అలుపెరుగని పోరాటం చేసి మహిళా హక్కుల కోసం విశేష కృషి చేసిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయి పూలే అప్పుడున్న మనువాద సిద్ధాంత వ్యక్తులు ఆడపిల్లలకు చదువు చెప్పొద్దని రాళ్లు బెండ టమాటోలు విసిరిన ఆడపిల్లలకు చదువు చెప్పి నారీ శక్తి ధైర్యాన్ని ప్రపంచానికి చాటిన వ్యక్తి సావిత్రిబాయి పూలే 129 వ రాజ్యాంగ సవరణ 33% రాజకీయ మహిళా రిజర్వేషన్లు లో బడుగు బలహీన వర్గాలకు సబ్ కోట కల్పించాలి అన్ని రంగాల్లో మహిళలకు అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం నాయకుడు గొలుసుల మధు,మేఘన, చందన,నందిని, స్పందన,మానస,రేవతి,మౌనిక,సోనీ,వెన్నెల,నవనీత,వైష్ణవి,మనీషా,తదితరులు పాల్గొన్నారు.

# పసుపు ధరలు మరింత పైపైకి

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, మార్చి 10 సాంగ్లీ మార్కెట్లో అంక్సాపూర్ రైతుకు 18,900 పలికిన ధర కేంద్రం ఎగుమతుల పెంపు , దిగుమతుల తగ్గింపులే కారణమంటున్న అధికారులు, వ్యాపారస్తులు గత ఐదేళ్లలో దేశంలో లక్షన్నర ఎకరాలకు పైగా పెరిగిన సాగు విస్తీర్ణం ధర ఇరవై వేలు దాటించి, తమ రికార్డులు తామే తిరగరాస్తామంటున్న ఎంపీ అర్వింద్పసుపు రైతుల మొహాల్లో ఇప్పుడిప్పుడే ఆనందం కనబడుతుంది. అప్పుడప్పుడో 2011లో పదహారు వేలు దాటిన పసుపు ధర ఇప్పుడు ఆల్ టైం రికార్డులను బద్దలు కొట్టింది . గత వారం రోజుల క్రితం నిజామాబాద్ మార్కెట్ యార్డులో పసుపు ధర క్వింటాలు కు రికార్డు స్థాయిలో 17011 పలకడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామానికి చెందిన పోడోళ్ళ రాజు రైతుకు సాంగ్లీ మార్కెట్లో 17,503 ధర పలకగా, నిన్న అదే గ్రామానికి చెందిన పాశపు మహేష్ అనే రైతుకు అదే మార్కెట్లో 18,900 ధర పలకడం విశేషం. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు మహబూబ్ నగర్ సమావేశంలో ప్రధాని మోడీ తెలంగాణ రాష్ట్రానికి పసుపు బోర్డు ప్రకటన మంజూరు చేయించడం, వెంటనే క్యాబినెట్ లో ఆమోదం తెలపడం, పసుపు బోర్డు కు సంబంధించి గెజిట్ కూడా విడుదలవడం తెలిసిందే. ఈ ప్రకటన తో పసుపు ధరలు గత ఏడాదితో పోల్చుకుంటే ఒక్కసారిగా పెరిగాయి. పసుపు సాగు విస్తీర్ణం గత ఐదేళ్లలో దేశవ్యాప్తంగా పెరిగింది. 2018-19 లో 6,46,947 ఎకరాలు సాగు కాగా, 2022-23 లో 8,04,259 ఎకరాలకు సాగు విస్తీర్ణం పెరిగింది. గత ఐదేళ్లలో 1,57,312 ఎకరాల పెరిగినప్పటికీ పసుపు ధరలు మాత్రం అమాంతంగా పెరుగుతున్నాయి. గత పది సంవత్సరాల నుండి పసుపు ధరలు హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ, గతంలో ఎన్నడూ కనీసం 6-7 వేలు ధర మించలేదు. కానీ గత నాలుగేళ్లలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పుల కారణంగా పసుపు ధరలు పెరుగుతున్నాయని అధికారులు వ్యాపారస్తులు పేర్కొంటున్నారు. దీనికి మరింత బలాన్ని చేకూర్చే విధంగా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2018-19 లో పసుపు ఎగుమతులు 1,33,600 టన్నులు కాగా, 2022-23 నాటికి ఇది 1,70,085 టన్నులకు చేరింది. ఒకవైపు కేంద్రం ఎగుమతులను ప్రోత్సహిస్తూనే, పసుపు దిగుమతులను క్రమ క్రమంగా తగ్గించింది. 2018-19 లో 30,578 టన్నుల పసుపు దిగుమతి చేసుకోగా , 2022-23 నాటికి



దిగుమతులను 16,769 టన్నులకు తగ్గించింది. ప్రస్తుత ధరలపై నిజామాబాద్ ఎంపీ అర్వింద్ స్పందిస్తూ, మునుపెన్నడూ లేనటువంటి విధంగా పసుపు ధరలు మార్కెట్లో ఉండటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, క్వింటాలు పసుపు ధరను 20,000 కల్పించే విధంగా చర్యలు చేపట్టినట్లు వివరించారు. వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ కింద కేంద్రం నిజామాబాద్ జిల్లాకు పసుపును ఎంపిక చేయడం, రాష్ట్రానికి పసుపు బోర్డు మంజూరు చేయడం, ఎగుమతులను పెంచి,దిగుమతులను సగానికి తగ్గించడం, స్పైసెస్ బోర్డు తో పని చేయించడం తదితర కారణాల వల్ల పసుపుకు మంచి ధర లభిస్తుందన్నారు. ప్రస్తుత ధరలను కూడా 20,000 పలికే విధంగా చేసి తమ రికార్డును తామే తిరగరాస్తామన్నారు. గతంలో పని చేసిన బిఆర్ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వాలు పసుపు రైతులను నట్టేట ముంచాయని, సేంద్రీయ ఎరువుల ధరలు, కూలీఖర్చులు మహారాష్ట్రతో పోల్చుకుంటే మూడింతలు ఉండడం , యువతకు ఉపాధి అవకాశాలు కల్పించలేక, వేలాదిమంది యువ రైతులు గల్ఫ్ దేశాలకు వలస వెళ్లడం తదితర కారణాల వల్ల జిల్లాలో సాగు విస్తీర్ణం తగ్గిందని కానీ దేశీయంగా మాత్రం సాగు విస్తీర్ణం పెరిగిందని తెలిపారు



## డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం
### డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్

చిట్యాల వార్తా మిర్రర్: భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ నల్గొండ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయక నిరుద్యోగులను విస్మరించిందన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతున్న వేళ దేశంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు మణిపూర్లో మహిళల పైన దాడులు దౌర్జన్యాలు జరుగుతున్న కేంద్ర ప్రభుత్వము ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెట్టిందన్నారు ప్రభుత్వ వ్యవస్థ పూర్తిగా కార్పొరేట్ల చేతిలో కీలుబొమ్మగా మారిందన్నారు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపికి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ డివైఎఫ్ఐ జిల్లా నాయకులు గుండాల నరేష్, రామకృష్ణ ,సంతోష్ ,శేఖర్, రాము శ్రావణ్ ,కిరణ్ ,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

## పహాడిషరీఫ్ లో రౌడీషీటర్ మొహమ్మెద్ ఉస్మాన్ దారుణ హత్య



జల్ పల్లి, మార్చి 9 (వార్త మిర్రర్) : ఓ రౌడీషీటర్ ను దారుణంగా గొంతు కోసి హత్య చేసిన ఘటన పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాతబస్తీ కాలపత్తర్ ప్రాంతానికి చెందిన మొహమ్మద్ ఉస్మాన్ (38 )అనే రౌడిషీటర్ గత సంవత్సరం కాలంగా పహాడీషరీఫ్ కు విచ్చేసి నివాసం ఉంటున్నాడు. శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో దర్గా లో ఉండగా గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు వచ్చి కత్తితో దారుణంగా గొంతును కోసి పరారయ్యారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికీ చేరుకుని క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ తో వివరాలు సేకరించారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## సావిత్రిబాయి జయంతిని
## ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలి
### ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చందు

మందమర్రి మార్చి 10: వార్త మిర్రర్ ప్రతినిధి సావిత్రిబాయి పూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని మందమర్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చందు, ప్రముఖ కవి, రచయిత సుందిళ్ల రాజయ్య లు డిమాండ్ చేశారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత,బిసి సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం సావిత్రిబాయి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత, బిసి సంఘాల నాయకులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం చందు, రాజయ్య లు మాట్లాడుతూ, విద్యావ్యాప్తికి విశేషంగా కృషి చేయడంతో పాటు సమాజ చైతన్యమే లక్ష్యంగా సేవలందించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడినటువంటి మొదటి మహిళా ఉపాధ్యాయురాలని తెలిపారు. చిన్న వయసులోనే అత్యాచారాలకు గురైనటువంటి వారిని అక్కున చేర్చుకుని విద్యాబోధన అందించినటువంటి సేవకురాలని,మరణించేంతవరకు తన జీవితాన్ని ప్రజల కోసమే పనిచేసిన ఉపాధ్యాయురాలాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు సకినాల శంకర్,ఎండి హుస్సేన్, ఎండి సలాముద్దీన్,ఆయా కుల సంఘాల నాయకులు కనకం రవి, పల్లె నర్సింహులు, బొలిశెట్టి రాజయ్య, వేణు, ఓదెలు పాల్గొన్నారు.



## ఘనంగా సావిత్రిబాయి పూలె వర్ధంతి

వలిగొండ వార్త బ్రదర్ మార్చ్ 10యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలకేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో ఆదివారంసాబిత్రిబాయి పూలె 127 వర్ధ%శీ%తి సందర్భముగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి,వలిగొండ పట్టాన అధ్యక్షులు నానచర్ల రమేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రాం చందర్,బతిని బాల రాజు,ఎక్కలదేవి శ్రీనివాస్,మైసోల్ల ప్రవీణ్,బత్తిని రాఘవేందర్, గొలనుకొండ క్రాంతి క్రిష్,అజాం సర్కార్, తిరుమలేశ్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ జాతీయ కార్యదర్శి సత్య కూమార్ ఆధ్వర్యంలో
## -బిజెపిలో చేరిన సంజయ్ దాస్ గౌడ్

చిట్యాల వార్తా మిర్రర్: తెలంగాణ సీనియర్ మలిదశ ఉద్యమ నాయకుడు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ ఆదివారం భువనగిరిలో జరిగిన బిజెపి పార్లమెంట్ ముఖ్య నాయకుల సమావేశంలో బిజెపి జాతీయ కార్యదర్శి సత్య కూమార్ సమక్షంలో పార్టీలో చేరారు. మీలాంటి తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పార్టీలో చేరడం సంతోషంగా ఉందని పార్టీ కోసం పూర్తి స్థాయిలో పనిచేయాలని మీకు సముచిత స్థానం పార్టీలో ఉంటుందని ఈ సందర్భంగా సంజయ్ దాస్ గౌడ్ కు సత్య కుమార్ హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమ కారులు బిజెపి లో చేరాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బిజెపి అభ్యర్థి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గొంగడి మనోహర్ రెడ్డి, బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి ఇంకెవరు, నియోజక వర్గ కన్వీనర్ మైల నరసింహ, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాస శ్రీనివాస్, బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ గుండాల నరేష్ గౌడ్, కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి కన్నె బొయిన మాహలింగం తదితరులు పాల్గొన్నారు.



## గౌడ సంఘం ఆత్మీయ
## సమ్మేళనానికి తరలిన గౌడ సంఘం నాయకులు

మందమర్రి మార్చి 10: వార్త మిర్రర్ ప్రతినిధి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళనానికి పట్టణానికి చెందిన గౌడ సంఘం నాయకులు తరలి వెళ్లారు. ఈ సమ్మేళనంలో రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను గౌడ సంఘం నేతలు ఘనంగా సన్మానించారు. ఆత్మీయ సమ్మేళనానికి తరలిన వారిలో గౌడ సంఘం పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్,రామగుండం మున్సిపల్ కార్పొరేటర్ పొన్నం విజయ్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు తరలివెళ్లారు.



## శంకర్పల్లి సీఐను సన్మానించిన మండల
## యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కొనింటి శశికాంత్

శంకర్పల్లి: మార్చి 10: (వార్త మిర్రర్ న్యూస్): శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని శంకర్పల్లి నూతన సీఐ ఎండి హబీబుల్లా ఖాన్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో శంకర్పల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొనింటి శశికాంత్ ఆధ్వర్యంలో నాయకులు సీఐను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో షారుక్, శ్రీధర్, సిహెచ్ శ్రీధర్ ఉన్నారు.



## సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకోవాలి

సమాజంలో నేటి మహిళలు దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకోవాలని బిసి కుల సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు,విహెచ్పిఎస్ జాతీయ నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ అన్నారు. బిసి కుల సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని పద్మశాలి భవనంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి సత్యనారాయణ హాజరై,సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి,ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతులు కులమతా భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించి,అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. విద్యతోనే స్త్రీ అభ్యున్నతి సాధ్యపడుతుందని భావించి, తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే తోకలిసి సావిత్రి బాయి పూలే మొట్టమొదటి బాలికల పాఠశాల ప్రారంభించిందని తెలిపారు. వారు మహిళా హక్కుల కోసం పోరాటం చేయడం సామాజిక బాధ్యత భావించారని తెలిపారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో ఉన్న వ్యక్తుల ముందుకు నడవలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు చిలగాని సుదర్శన్, మడిపెల్లి వెంకటేశ్వర గౌడ్,గాదాసు శంకరయ్య, సామల సత్యనారాయణ, గాజుల ప్రతాప్,వెల్ది ప్రభాకర్, బండారి రాజేశం, ఉడుత చంద్రమౌళి, మండ భాస్కర్ బుర్ర రాజు,గుడిమెట్ శ్రీనివాస్, రాంటెంకి దుర్గరాజు లు పాల్గొన్నారు.



## శంకర్పల్లి నూతన సిఐను సన్మానించిన
## మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు శివ యాదవ్

శంకర్పల్లి: మార్చ్ 10: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్పల్లి నూతన సీఐ మహమ్మద్ హబీబుల్లా ఖాన్ ను ఆదివారం పోలీస్ స్టేషన్ లో మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు శివ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు సిఐను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శంకర్పల్లి సర్కిల్ పరిధిలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా తమ వద్దకు వచ్చి కలవాలని సూచించారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీస్ వారికి అందరూ సహకరించాలని కోరారు.





# గడపగడపకు యువజన కాంగ్రెస్

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 10 మార్చి 10వ తేదీన భువనగిరిలో యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశానుసారం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఎక్జిక్యూటివ్ సమావేశం అసెంబ్లీ అధ్యక్షులు అవేజ్ చిస్తి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి,ముఖ్య అతిథిగా భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ భువనగిరి అసెంబ్లీ ఇంచార్జ్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్ హాజరై వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను గడపగడపకు యువజన కాంగ్రెస్ తీసుకెళ్లాలని పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, కార్యకర్తలకు తెలియజేశారు, గతంలో యువజన కాంగ్రెస్ శాసన సభ ఎన్నికల్లోభువనగిరి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఎలాగైతే కష్టపడి భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకొచ్చారో అదేవిధంగా మళ్ళీ కష్టపడి పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ తేవాలని కోరడం జరిగింది.గడపగడపకు యువజన కాంగ్రెస్ కరపత్రాన్ని రిలీజ్ చేయడం జరిగింది.ఈ యొక్క సమావేశాన్నికి యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎనగండ్ల సుధాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రవి నియోజకవర్గం ఉపాధ్యక్షులు కొల్లూరు రాజు సందీప్ అసెంబ్లీ కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను విజయవంతం అవడంలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ముఖ్యం

మిర్యాలగూడ, మార్చ్:-10 (వార్త మిర్రర్)టీఎన్జీవో మిర్యాలగూడ అర్బన్, రూరల్ యూనిట్ల 2024 సంవత్సర క్యాలెండర్ మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తుంది అని దానిలో భాగంగానే 317 %+ూ% పై కమిటీ వెయ్యడం జరిగిందని అన్నారు. త్వరలో రెండు డి ఎ, మరియు పి ఆర్ సి ఇచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందని అన్నారు. ఇతర సమస్యలను కూడా ప్రభుత్వం పరిష్కరిస్తుంది అని ఉద్యోగులు ప్రభుత్వానికి, ప్రజలకు వారదులుగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో తమవంతు కృషి చేసి రాష్ట్రాన్ని అగ్రగామిగా ఉంచాలని కోరారు. ఈ సందర్భంగా పట్టణ %ద% రూరల్ అధ్యక్షులు %ద% కార్యదర్శి మొదటి తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన టి ఎన్ జీవో జిల్లా అధ్యక్షులు నాగిల్ల మురళి, కార్యదర్శి శేఖర్ రెడ్డి, సహాధ్యక్షులు రాజు, సంయుక్త కార్యదర్శి సైదులు సత్కరించుకొని శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కార్యదర్శి కే చంద్రారెడ్డి , అర్బన్ అధ్యక్షులు తవిడబోయిన సైదులు గంగపుత్ర, రూరల్ యూనిట్ అధ్యక్షులు నారాయణ స్వామి కార్యదర్శులు శ్రీ వడ్ల మధుసూదన చారి, నుస్రత్ అలీ, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి హబీబ్,సహాధ్యక్షులు . జానిపాష కోశాధికారులు కృష్ణ నాయక్, %వీస%. అజీమొద్దిన్, నిడమానూరు యూనిట్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, సోమ్లానాయక్, ప్రసాద్, రవీందర్, రాహుల్, రాంకోటి, వేణు, రవి, రజినీకాంత్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం మిర్యాలగూడ కార్యదర్శి దైద వెంకన్న మరియు వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.



# రెడ్ల రేపాకలో అగ్ని గుండాలు

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 10మహాశివ రాత్రిని పురస్కరించుకుని మండల పరిధిలోని రెడ్ల రేపాకలో గ్రామంలో ఆదివారం రోజు తెల్లవారుజామున అగ్ని గుండాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వీర ముష్టి పూజారులు అందంగాఅలంకరించిన ప్రభతో డప్పు చప్పుళ్ళు సన్నాయి వాయిద్యాల మధ్య అగ్నిగుండం ప్రవేశం కన్నుల పండుగగా కొనసాగింది ప్రభతో పాటు నూతన వధూవరులైన శివపార్వతుల పూల పల్లకిని ఎత్తుకొని అగ్ని గుండాలపై పరుగులు తీశారు.ఈ సందర్భంగా శివనామ స్మరణ చేస్తూ భక్తులు అగ్గి గుండం మీదుగా నడిచి తమ భక్తిని చాటుకున్నారు అనంతరం ఆది దంపతులను కోలాట ప్రదర్శన నడుమ గ్రామ పురవీధులలో ఊరేగించారు అలాగే ఇందూరు విద్యాసంస్థల అధినేత రేపాక ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి రేపాక రమేష్ రెడ్డి10 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికిపూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేపాక అరుంధతి రమేష్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ జంగం శంకరయ్య దేశబోయిన సూర్యనారాయణ యాదవ్ పాశం సత్తిరెడ్డి మాద శంకర్ గౌడ్ బద్దం నరసింహ గౌడ్ దేశబోయిన మల్లికార్జున్ యాదవ్ గాడిపల్లి యాదయ్య జువ్వగాని సుమన్ చెవ్వ అశోక్ పంతంగి కిష్టయ్య గ్రామస్తులు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## వైభవంగా మహేశ్వరం శ్రీ శివగంగ రాజరాజేశ్వరి దేవి బ్రహ్మోత్సవాలు



మహేశ్వరం వార్త మిర్రర్ : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం గ్రామంలోని శ్రీ శివగంగ రాజరాజేశ్వరి దేవి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. భక్తులతో కిటకిటలాడుతున్న ఆలయ ప్రాంగణం. రంగారెడ్డి జిల్లాలో అతి ప్రాచీన 400 సంవత్సరాల పుణ్యక్షేత్రమైన మరియు చారిత్రకంగా ప్రసిద్ధిగాంచిన మహేశ్వరం శ్రీ శివగంగ రాజరాజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా దేవాలయ కమిటీ చైర్మన్ అల్లికుమార్ మాట్లాడుతూ శివగంగా రాజరాజేశ్వరి బ్రహ్మోత్సవాలు 7 తారీఖు నుండి 11వ తారీఖు వరకు జరుగుతాయని ఈ ఉత్సవాలు తెలంగాణ నలుమూలల నుండి విచ్చేస్తున్న భక్తులకు ఎలాంటి ఆటంకాలు ఇబ్బందులు లేకుండా నీరు అత్యవసర పరిస్థితులు ఆసుపత్రి వంటి వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని.వచ్చిన భక్తులకు కూడా అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశామని తెలిపారు ఈ ఉత్సవానికి సహకరిస్తున్న గ్రామ పెద్దలకు మరియు పోలీస్ సిబ్బందికి అలాగే పారిశుద్య కార్మికులకు సోదరులకు ఈ దేవాలయానికి విచ్చేస్తూ సహకరిస్తూన భక్తులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు దాదాపు 90000 నుండి ఒక లక్ష మంది భక్తులు ఇప్పటివరకు దర్శించుకున్నారని ఇంకా పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని ఒక పురాతన ప్రాచీన మహిమ గలిగిన పుణ్యక్షేత్రం శివయ్యను రాజరాజేశ్వరి మాతను దర్శించుకోవడానికి ఉత్సాహంతో భక్తులు కదిలి వస్తున్నారని తెలిపారు

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలకు విచ్చేస్తున్న శతకోటి భక్త జనావళికి స్వాగతం సుస్వాగతం జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా 30 వ సంవత్సర అఖండ జ్యోతి యాత్రకు విచ్చేస్తున్న శతకోటి భక్త జనావళికి బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ స్వాగతం సుస్వాగతం అన్నారు ముక్కోటి దేవతలు ఆహుతులుగా లోక కళ్యాణం విశ్వశాంతి కోసం అంగరంగ వైభవంగా 11 రోజులపాటు జరిగే లక్ష్మి నరసింహ తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈనెల 11 నుంచి 21 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర వ్యాప్తంగా దేశవ్యాప్తంగా విచ్చేస్తున్న భక్తులకు సాదర స్వాగతం చెప్తున్నమని అన్నారు ర్యాకల శ్రీనివాస్



# పెండింగ్ పనులను సమస్యలను పరిష్కరిస్తా

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో జెడ్పి చేర్పర్సన్ తీగల అనితా హరినాథ్ రెడ్డి

మహేశ్వరం (వార్త మిర్రర్) మార్చ్ 10 : ఈరోజు మహేశ్వరం మండల్ రామచంద్రగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల తో సమావేశమైన రంగారెడ్డి జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ డాక్టర్ తీగల అనిత హరినాథ్ రెడ్డి.చైర్పర్సన్ అనిత రెడ్డి కార్యకర్తలతో గ్రామంలో ఉన్న పెండింగ్ పనులను అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్యా వున్న కూడా వారి దృష్టికి తీసుకు రావాలని కోరారు. వీలైనంత త్వరగా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. గ్రామాలలో వీలైనంత త్వరగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి మీ సహకారం అందించాలని కార్యకర్తలతో వారు చర్చించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నానా అవస్థలు పడి పంట పండించి అమ్మబోతే రోజుకో ధర రైస్ మిల్లర్స్ చేతిలో నష్టపోతున్న రైతులు

మిర్యాలగూడ, మార్చి 10:-( వార్త మిర్రర్) నానా కష్టాలు పడి యాసంగి పంట రైతన్న పండించుకుంటే రైస్ మిల్లర్స్ చేతిలో నష్టపోతున్నారు. మిర్యాలగూడ డివిజన్ లోని చెరువులు, బోరు బావుల కింద రైతులు వరి పండించుకుని, పంట చేతికొచ్చే సమయంలో నీళ్లు లేక తక్కువ దిగుబడితో గట్టేక్కారు. మిర్యాలగూడ మండలంలోని రైతులు పండించిన పంటను అమ్ముకోవడానికి అవంతిపురం, గూడూరు, సాగర్ రోడ్డు, వేములపల్లి మండలం శెట్టిపాలెంలోని రైస్ మిల్లుల వద్ద ధాన్యం ట్రాక్టర్లు బారులు తీరారు. పండించిన దాన్యం అమ్ముకునేందుకు రైస్ మిల్లుల వద్దకు వెళితే వారి ఇష్టారాజ్యంగా దాన్యం ధర చెబుతున్నారు. మొన్న, నిన్న ఉన్న ధర నేడు లేదు. రైతు పండించిన చింట్లు జెఎస్ఆర్ దాన్యం ధర మొన్న క్వింటాలు ధర రూ.2,700, నిన్న రూ.2,600లు పలకగా ఆదివారం రూ.2,500లు ఉంది. హార్వెస్టర్ తో దాన్యం నుర్పిడి చేసి పచ్చిగా, తేమ ఎక్కువగా ఉండటంతో మిల్లర్ చెప్పిన ధరకు రైతు విక్రయస్తూ నష్టపోతున్నారు. ధాన్యం అమ్మిన డబ్బులు చెల్లింపు లేదు. 20, 30 రోజుల గడువు పెడ్తున్నారు. గడువు లోపు చెల్లిస్తారనే నమ్మకం తక్కువ. రైస్ మిల్లుల వద్ద రైతులు బారులు తీరుతుండటంతో వారి బలహీనతను సొమ్ము చేసుకుంటున్నారు.ఆరుగాలం కష్టపడ్డ రైతులకు ధర గిట్టుబాటు కావడం లేదని రైస్ మిల్లర్స్ ను రైతులను ప్రభుత్వం సమన్వయ పర్చాలని గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని సుబ్బారెడ్డిగూడెం రైతు గజ్జెల నర్సిరెడ్డి కోరారు.



## అంగరంగ వైభవంగా లిరాజరాజేశ్వర నాగాలయ రథోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 11రాయికల్ మండలంలోని శ్రీ రాజ రాజేశ్వర నాగాలయంలో గత మూడు రోజులుగా జరుగుతున్న మహా శివరాత్రి వేడుకలు నేటితో ముగిశాయి. రథం ముందు ఉత్సవ విగ్రహాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బ్రాహ్మహోత్తముల వేదమంత్రాల ఉచ్చరణ సాక్షిగా ధమరుకనాదాలతో బైండ్లో ల వాయిద్యాల నడుమ, శివ సాత్తులు శివాలెత్తగా భక్తులు నిమయ నిష్ఠలతో రథాన్ని తాళ్లతో లాగగా ఆలయం చుట్టూ రథోత్సవ వేడుక కనుల పండగ జరిగింది. వేలాదిమంది భక్తులు స్వామివారి రథం చుట్టూ చేరిఓం నమశ్శివాయ అనే నాదాలతో ఆలయ ప్రాంగణం దద్దరిల్లింది. పరమశివుడు పరవశించగా ఆలయం చుట్టూ తిరిగి గుడి ముందు రథాన్ని ఉంచి ఉత్సవ విగ్రహాలను సన్నాయి వాయిద్యాల మధ్య ఆలయంలోకి తీసుకెళ్ళు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగ ఉదయం నుండి అన్నదానం కార్యక్రమం నిర్వహించగ, ఓడ్డెర కాలనీ గ్రామపంచాయతీ నుండి అధిక సంఖ్యలో భక్తులు బద్ది పోచమ్మకు మొక్కలు తీర్చుకున్నారు. ఆలయం చుట్టూ అనేక బొమ్మల, తినుబండారాల దుకాణ సముదాయాలు జనంతో నిండాయి. పోలీస్ శాఖ వారు సబ్ ఇన్స్పెక్టర్ అజయ్ ఆధ్వర్యంలోఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. వైద్యశాఖ వారు ముందస్తుగా భక్తుల అవసరాల రీత్యా అందుబాటులో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ వో విక్రమ్ గౌడ్, చైర్మన్ దానవెని రాము, మాద జల, బోదాసు రాజారెడ్డి,నర్సారెడ్డి,ఏనుగు నాగిరెడ్డి,ముక్కెర ముత్యం,బొంగొని భూమా గౌడ్, చెరుకు రాజేశ్వర శర్మ,లతో పాటు ఎంపిటిసి మందుల శ్రీనివాస్, మాజీ తాజా సర్పంచ్ బత్తిని రాజేశం,జక్కుల చంద్ర శేఖర్, మంద రమేష్,బెక్కం తిరుపతి, నాయకులు మన్నేగుండ్లనర్స య్య,ప్రవీణ్, పాల్గొన్నారు.




## జనయేత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి

మిర్యాలగూడ, మార్చి 10:-( వార్త మిర్రర్) భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని, సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మునిర్ మాట్లాడుతూ సావిత్రీబాయికుఅప్పటికి పదమూడు సంవత్సరాల వయస్సు ఉన్న మహారాష్ట్ర అత్యంత ప్రసిద్ధసంఘ సంస్కర్తలలో ఒకరైన జ్యోతిరావు పూలేతో వివాహం జరిగింది. దేశంలోనే తొలి విప్లవ స్త్రీవాదిగా పేరుగాంచిన సావిత్రీబాయి చదవడం, రాయడం నేర్చుకున్నారు. ఈ నైపుణ్యాలను నేర్చుకున్న తర్వాత, ఆమె పూణేలోని మహర్వాడలో బాలికలకు నేర్పించడం ప్రారంభించారన్నారు. పాఠ్యాంశాల్లో గణితం, సైన్స్ మరియు సామాజిక శాస్త్రాలు ఉన్నాయి మరియు పాశ్చాత్య విద్యపై ఆధారపడిందన్నారు. సమాజం నుండి ప్రతిఘటన ఉన్నప్పటికీ వారు పాఠశాలలు, రెండు ఎడ్యుకేషనల్ ట్రస్టులను కూడా స్థాపించారు - పూణేలోని స్థానిక మహిళా పాఠశాల, అణగారిన కులాల నుండి మహరలు, మాంగ్లు ఇతరుల విద్యను ప్రోత్సహించే సొసైటీ. 1852లో, బ్రిటీష్ ప్రభుత్వం విద్యారంగంలో పూలే కుటుంబం చేసిన గొప్ప కృషిని గుర్తించి, సావిత్రిబాయిని ఉత్తమ ఉపాధ్యాయురాలిగా పేర్కొంటూ సత్కరించారన్నారు.. 1863లో, జ్యోతిరావు, సావిత్రీబాయి బాల్హత్య ప్రతిబంధక్ గృహాన్ని ప్రారంభించారు, ఇది భారతదేశంలోని మొట్టమొదటి శిశు హత్యను నిషేధించడం, గర్భిణీ బ్రాహ్మణ వితంతువులు, అత్యాచార బాధితులకు సహాయం చేయడం. సావిత్రీబాయి వరకట్నం, ఇతర అణచివేత సామాజిక ఆచారాలకు వ్యతిరేకంగా కూడా పోరాడారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులుసైదమ్మ, ఫిరోజా, నౌసిబ్, స్వాతి, ఉమా, సంతోషి, సాయి, చరణ్, షాహిద్, శ్రీను, రేణుక పాల్గొన్నారు

## ప్రజాదీవెన సభను జయప్రదం చేయండి :మంత్రి పొంగులేటి

### కాంగ్రెస్ శ్రేణులు, పార్టీ అభిమానులకు పిలుపునిచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



మణుగూరు, 10 ,( వార్తమిర్రర్). భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,మణుగూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాల మైదానంలో 11 వ తేదీన మధ్యాహ్నం 3గంటలకు జరిగే ప్రజా దీవెన సభను విజయవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలుత భద్రాచలం రాములోరిని దర్శించుకుంటారని, ఆ తర్వాత అక్కడి వ్యవసాయ మార్కెట్ కమిటీ గ్రౌండ్లో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అనంతరం మణుగూరులో ప్రజాదీవెన సభలో ప్రసంగిస్తారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలకు గాను ఇప్పటికే నాలుగు గ్యారంటీలను నెరవేర్చామని, తాజాగా ఐదో గ్యారంటీకి సీఎం శ్రీకారం చుడతారని పేర్కొన్నారు. కావున ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రజాదీవెన సభను విజయవంతం చేయాలని కోరారు.



# అక్రమ రవాణా చేస్తున్న ఇసుక లారీ పట్టివేత

మందమర్రి మార్చి 10: వార్త మిర్రర్ ప్రతినిధి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న టిప్పర్ లారీ (టిఎస్ 21టి 9992)ని ఆదివారం పట్టణ పోలీసులు పట్టుకున్నారు. పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం, విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లాలోని రెబ్బెన నుండి జగిత్యాల వైపు ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్ లారీని పట్టుకోవడం జరిగిందని, లారీ డ్రైవర్ ను విచారించగా తన నేరాన్ని అంగీకరిస్తూ,రెబ్బెనకు చెందిన నార్ల శ్రీనివాస్ అనే వ్యక్తి దగ్గర నుండి జగిత్యాలకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు.ఇసుక కు సంబంధించి ఎలాంటి పత్రాలు లభించనందున కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



## మహిళలు సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

మందమర్రి మార్చి 10: వార్త మిర్రర్ ప్రతినిధి నిజాయితీగా ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా,నిస్వార్థ సేవలతో అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం,అలుపెరుగని పోరాటం చేసిన సాహస వీర నారి సావిత్రిబాయి పులే అని, ఆమె జీవితాన్ని నేటి మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు కొండిల్ల శ్రీనివాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ సకినాల శంకర్ లు కొరారు.పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ,దేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని, స్త్రీల విద్యాభివృద్ధికి, పీడిత ప్రజల కొరకు కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమకారిణి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిసి సంఘం యువజన అధ్యక్షుడు మూదారపు శేఖర్,కోశాధికారి ఓద్ద%శీ% సాగర్,ముఖ్య సలహాదారులు బేర వేణుగోపాల్,మీడియా ఇంచార్జ్ ఎండి హుస్సేన్, నాయకులు కట్కోజుల వేణు, మహారాజు సంపత్, బొల్లిశెట్టి రాజన్న, రంజాన్, శేఖర్, రాజు, ప్రభాకర్, రాయబారపు వెంకన్న, రాజు, అనుప మల్లేష్ లు పాల్గొన్నారు.



## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి

మిర్యాలగూడ ,మార్చ్ :-10 (వార్త మిర్రర్) భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త. సాంఘిక సంస్కర్త జ్యోతిరావు పూలే సతీమణి. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం. ఆధ్వర్యంలో గాంధీనగర్ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ స్టీరింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్తమహిళా విద్యలో అగ్రగామి: సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకురాలు. 1848లో, ఆమె సామాజిక నిబంధనలను ఉల్లంఘిస్తూ పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించారని అన్నారు. సావిత్రీబాయి పూలే వితంతువుల హక్కుల కోసం వాదించేది. ఆమె వితంతువులను లేమి జీవితంలోకి నెట్టివేసే ప్రబలమైన ఆచారాలకు వ్యతిరేకంగా మరియు వితంతువులు పునర్వివాహం చేసుకునే హక్కు కోసం ప్రచారం చేశారన్నారు.సంఘ సంస్కర్త: సావిత్రీబాయి , జ్యోతిరావు పూలే తమ జీవితాలను సంఘ సంస్కరణకు అంకితం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ స్టీరింగ్ కమిటీ సభ్యులు దైద సత్యం, కత్తుల సూర్యనారాయణ, ఉబ్బేపల్లి కాశయ్య, యువజన సంఘం పట్టణ అధ్యక్షులు దైద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ వార్డు సభ్యుడు సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

శంకర్‌పల్లి: మార్చి 10: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్‌పల్లి పట్టణ మాజీ వార్డు సభ్యుడు సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఆరవ వార్డుకు చెందిన నాయకులు సుధాకర్ రెడ్డి తో కేక్ కట్ చేయించి శాలువాతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో జగన్ గౌడ్, చేవెళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, పట్లోళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటేశం, పెంటయ్య, ఎండి రావుస్, సయ్యద్ వాజిద్ ఉన్నారు.




## మహిళలు క్రియాశీల రాజకీయాల్లో రాణించేందుకు కృషి చేయాలి... హై కోర్ట్ జడ్జి సూరేపల్లి నంద

## తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 10.. మహిళలు క్రియాశీల రాజకీయాల్లో రాణించేందుకు కృషి చేయాలని హైకోర్టు జడ్జి సూరేపల్లి నంద పేర్కొన్నారు. తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జడ్జి సూరేపల్లి నందా మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో మహిళల కృషి ఎంతో ఉందన్నారు. కస్తూరిబా సరోజినీ నాయుడు లాంటి వారు స్వాతంత్రం కోసం పోరాడిన వారు అని గుర్తు చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం చట్టాలు ఎన్నో ఉన్న అవి అమలు కావడం లేదన్నారు. అనంతరం తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ కేవలం మహిళా దినోత్సవం రోజు మాత్రమే మహిళలను గౌరవించడం కాదని ప్రతిరోజు మహిళలను గౌరవించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. మహిళల అభివృద్ధి దేశాభివృద్ధి అని కొనియాడారు. ఈ సందర్భంగా చిన్నారులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా అరుణృత్యం చేసి ఆకట్టుకున్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తార్నాక మహిళా సంఘం అధ్యక్షురాలు సుబ్బలక్ష్మి హరగోపాల్, డాక్టర్ మంజుల సుబ్బలక్ష్మి, డాక్టర్ సభ ఫాతిమా, తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి పి.రామ్మోహన్ రెడ్డి, డాక్టర్ టి లక్ష్మీనారాయణ, పి శోభాకర్ రావు, డాక్టర్ సి.సుమన,ఎ. నిరంజన్ బాబు తో పాటు పలువురు పాల్గొన్నారు.



## చలివేంద్రం ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీదుర్గ భవన నిర్మాణ కార్మిక సంఘం

### కార్మికులకు టీ షర్టు క్యాప్ లను అందజేసిన మల్లెల శ్రీనివాస్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 10.....లాలాపేట్ లో శ్రీ లక్ష్మీదుర్గ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో లాలాపేట్ రామ్ థియేటర్ ముందు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ముఖ్యఅతిథిగా జేఏసీ నాయకులు బండి మహేష్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంకో సిమెంట్ కంపెనీ టెక్నికల్ అధికారి సూర్య హాజరై కార్మికులకు టోపీలు టీషర్టు పంపిణీ చేసి కార్మికుల కోసం ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించేందుకు కల్పిస్తామని హామీనిచ్చారు. కార్మిక సంఘం అధ్యక్షుడు మల్లెల శ్రీనివాస్ మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా తాము చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సునీల్ ముదిరాజ్, మల్లికార్జున్, యూత్ కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ అధ్యక్షుడు కిషోర్ యాదవ్, కార్మిక సంఘం నాయకులు సభ్యులు నరసింహ, పెంటన్న,రవి, పరమేష్, మజ్జిగ శ్రీనివాస్, అశోక్ యాదవ్, జయ నాయక్ రాజు పాల్గొన్నారు.







## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

మందమర్రి మార్చి 10: వార్త మిర్రర్ ప్రతినిధి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో సేవలందిస్తున్న పలువురు మహిళలను శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. సన్మానం అందుకున్న వారిలో జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయురాలు సరిత, లాయర్ మణి, మెప్మా ఆర్పి సరోజ, టైలర్ ప్రమీల, వనిత క్లబ్ రీజియన్ కార్యదర్శి ధనలక్ష్మి,పోలీస్ కానిస్టేబుల్ లు ఉన్నారు. ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు గడ్డం సరిత మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ సభ్యులు బొడ్ల కవిత, ఉమా,సావిత్రి, లహరిక లు పాల్గొన్నారు.



## భాషా పండితుల కు పదోన్నతులు కల్పించి సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కల్పించాలి

### అభినందన సభ లో జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 9భాషా పండితుల ఆత్మీయ సమ్మేళనం నూతన ప్రభుత్వానికి అభినందన సభ కార్యక్రమాన్ని భాషా పండితుల పక్షాన హైదరాబాద్ గాంధీభవన్ ప్రకాశం హాలు లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ ప్రత్యేక ఆహ్వానితులు టిపిసిసి అధికార ప్రతినిధి, మ్యానిఫెస్టో కమిటి సభ్యులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డికి సభ అధ్యక్షులు యం.డి. అబ్దుల్లా కు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు జగిత్యాల జిల్లా శాఖ పక్షాన జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్ పుష్పగుచ్చం అందజేసి ఘన సన్మానం చేసారు. ఈ సందర్భంగా స్వామి యాదవ్ మాట్లాడుతూ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయించాలని, సుమారుగా గత ముప్పై సంవత్సరాలుగా భాషా పండితులు సమాన పనికి సమాన వేతనం సమాన గౌరవం లభించక వెట్టిచాకిరి, శ్రమదోపిడికి గురౌతూ ఆత్మగౌరవం చంపుకొని పని చేస్తున్నారని, భాషా పండితుల కు పదోన్నతులు కల్పించి న్యాయం చేయాలని, ఈ ప్రజా ప్రభుత్వం తో గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి కృషి, చొరవతో భాషాపండితుల సమస్యలు పరిష్కారమౌతాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి భాషా పండితుల పదోన్నతులు, టెట్ మినహాయింపులు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఆర్.యు.పి.పి.టి. జగిత్యాల జిల్లా శాఖ పక్షాన హర్షవర్ధన్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతి కృష్ణ, సభానిర్వాహకులు ఆదిలాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు వివేక్ భవానీ, మెడ్చల్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మన్, కనకయ్య, విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## చిట్యాల పట్టణ గౌడ సంక్షేమ సంఘం అభివృద్ధికి పాటుపడతా

### చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంక రెడ్డి

చిట్యాల వార్తా మిర్రర్ : నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని చిట్యాల గౌడ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డిని కలిసి ఏప్రిల్ 26, 27,28 తేదీలలో జరగబోయే కంఠమహేశ్వర స్వామి పండుగకు మున్సిపాలిటీ నుండి సహకారం కావాలని చైర్మన్ కోరడం జరిగినది అందుకు గాను మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి సంపూర్ణ సహకారం అందిస్తానని మాట ఇచ్చినారు వారికి గౌడ సంఘం తరఫున ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మారగోని రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పబ్బతి సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు ఉయ్యాల మల్లేష్ గౌడ్,మేకల సురేష్ గౌడ్, పంతంగి వెంకన్న గౌడ్, బొడ్డు శంకర్ గౌడ్, పాలకూరి వెంకన్న గౌడ్ మొదలగు వారు పాల్గొన్నారు



## మోత్కూర్ మున్సిపాలిటీ పరిధి తొమ్మిదివ వార్డులో తాగునీటి పైప్ లైన్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ గుర్జం కవిత లక్ష్మీ నరసింహా రెడ్డి

మోత్కూర్ వార్తా మిర్రర్ మార్చ్ 10మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డులో గతంలో ఏర్పాటుచేసిన మంచినీటి పైప్ లైన్ పూర్తిగా ధ్వంసం కావడంతో 2,50,000 వ్యయంతో నూతన పైప్ లైన్ వేయుటకు స్థానిక కౌన్సిలర్ డబ్బేటి విజయ రమేష్ గారు నూతన చైర్మన్ గారి నుండి నిధులు మంజూరు చేయించుకుని ఈరోజు అట్టి పైప్ లైన్ ను ప్రారంభించడం జరిగింది అదేవిధంగా రెండవ వార్డ్, ముడ వార్డ్, 12వ వార్డ్, మొత్తం నాలుగు వార్డుల లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు మున్సిపల్ చైర్మన్ గుర్జం కవిత లక్ష్మీ నరసింహారెడ్డి 10,00000 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, కారుపోతుల శిరీష శ్రీనివాస్, మలిపెద్ది రజిత రామ్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ పోలినేని ఆనందమ్మ, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వెంకట్ కారుపోతుల, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కూరేళ్ల శ్రీరాములు, ఎన్ ఎస్ యూ ఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీను, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మెంట నగేష్, కాంగ్రెస్ నాయకులు కూరేళ్ల కృష్ణ, బీసు రాహుల్, గ్రామ పెద్దలు బీసు లింగయ్య,మర్రి వెంకన్న తదితరులు పాల్గొన్నారు




## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

దేవరకొండ మార్చి 10 వార్త మిర్రర్ :వారంతా చిన్ననాటి స్నేహితులు.. ఒకేచోట చదువుకున్నారు.. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. దేవరకొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2006%--%07 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువతో ఘనంగా సన్మానించారు. 45మంది పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొంది. ఇక నుంచి టచ్‌లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు ఈ మధుర జ్ఞాపకాలను తమ తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రవణ్, రవీందర్, రాంబాబు, గణేష్ గోవర్ధన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ ఆర్థిక చేయూత

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 10 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన ఎలిమినేటి యాదమ్మ నిన్న సాయంత్రం మరణించడం జరిగింది. వారి పార్థీవ దేహానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి ,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఆనంతరం ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య బీర్ల ఫౌండేషన్ సహకారంతో మృతురాలి కుటుంబానికి 5000 వేల రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ దొంతరబోయిన నవ్య భాస్కర్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పాశం వినోద,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి మురళీ నాయకులు ఎద్దు వెంకన్న,పాశం అనంతరెడ్డి, ఎలగందుల శ్రీనివాస్, వెల్మకన్నే స్వామి,సత్యనారయణ, దొంతరబోయన మురళీ,కోరే యాదయ్య, ఎలిమినేటి తిర్మల్,ఎలగందుల మహేష్, మొలుగురి రాజు,చిత్తర్ల అనిల్, ఎలిమినేటి శివశంకర్,గుండెగానీ కిరణ్, తొండల అనిల్, లోడి మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## అనేకమంది మహిళలకు చైతన్యం తీసుకువచ్చిన గొప్ప మహనీయురాలు సావిత్రిబాయి పూలే....బుర్ర శ్రీనివాస్ గౌడ్

మోత్కూర్ వార్త మిర్రర్ మార్చి 10భారతీయ సంఘ సంస్కర్త ఉపాధ్యాయునిగా, రచయిత్రిగా అన్ని వర్గాల ప్రజలకు అభ్యున్నతి గా నిరంతరం కృషి చేసిన బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సావిత్రి భాయి పూలే అని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఆదివారం నాడు మోత్కూరు లోని స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద ఆమె 127 వ, వర్ధంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహిళలు అంటారానితనానికి, కుల వివక్ష గురికాకుండా ప్రజలను చైతన్యం చేయడానికి 1848 సం...మహారాష్ట్ర లోని పూణే ప్రాంతంలో తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో ఓ పాఠశాల నెలకొల్పి అనేకమంది మహిళలను చైతన్యం తీసుకవచ్చిన గొప్ప మహనీయురాలు సావిత్రి భాయి పూలే అని ఆమె సేవలను కొనియాడారు.ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో..అప్షన్ సభ్యులు గనగాని నర్సింహ్మా, పసునూరి యాదయ్య, లాధినేని సోమేశ్వర్, బుంగ యాదయ్య, కాసగాని శ్రీను, పల్లెపంగా నర్సింహ్మా, సాయిని కృష్ణ మాదూరి రవీందర్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## గోసంగి వేషధారణలో చిందు కళాకారులు రామ నర్సయ్య బృందం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 10 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం లింగరాజు పల్లి గ్రామంలో గోసంగి వేషధారణలో జాంబవ పురాణంలో మాదిగ జాతి కులాలలో ఎలా పెద్దదో వివరిస్తున్న రామ నరసయ్య చిందు కళాబృందం ద్వారా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంజమూరి నరసయ్య, ఎడ్ల కాడి కాశి, దుపెల్లి నరసింహ, బూసి నరసయ్య, ఇంజమూరి పరమేష్ , మహిళలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని పాల్గొనడం జరిగింది.



## యాదగిరిగుట్టకు విచ్చేయుచున్న సిఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 10 : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు -2024 పురస్కరించుకొని రేపు ఉదయం విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య , జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే .



## ఫిలాంత్రోఫిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం సందర్భంగా ఉమెన్

### ఐకాన్2024 పురస్కారం

### అందుకున్న బాలికల ఎస్సీ హాస్టల్ వార్డెన్ రాజాలు బాయి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి10 : తెలంగాణ రాష్ట్రం లో రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన ఎన్జీవో సమస్త ఫీలాంత్రోఫిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో తేదీ: 9/3/2024 శనివారం నాడు సాయంత్రం 6.గంటలకు జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉమెన్ ఐకాన్ 2024 పురస్కారాల వేడుక హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ హాలులో ఉత్తమ ఆదర్శ మహిళాలకు శాలువతో సన్మానించి అవార్డు ప్రదానం చేయడం జరిగింది. ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా సురభి వాణి దేవి శాసన మండలి సభ్యురాలుతో పాటు గాల్రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి టిపిసిసి అధికార ప్రతినిధి పిఆర్టీయు తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మరియు పి వి మదన్మోహన్ సీనియర్ జర్నలిస్టు ఆకాశవాణి దూరదర్శన్ తెలంగాణ వారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. సన్మాన పురస్కార అవార్డు గ్రహీతలకు వారి వారి ఉద్యోగారీత్యా సేవా సోషల్ సర్వీస్ మరియు రాజకీయ ప్రజా సేవా చేసే వారిని గుర్తించి జాతీయ మహిళా దినోత్సవంన పురస్కార అవార్డు ఉమెన్ ఐకాన్ 2024 ను ఎస్సీ బాలికల వసతి గృహం వార్డెన్ రాజాలు బాయి అందుకోవడం జరిగింది.

# కార్మికుల సమస్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వినతి పత్రం

## ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి

దేవరకొండ మార్చి 10 వార్త మిర్రర్ ::కార్మికుల సమస్యలపై త్వరలో అన్ని పరిష్కరిస్తామనిరెండవ ఏఎన్ఎం అంగన్వాడి మిషన్ భగీరథ మధ్యాహ్న భోజనం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై ఆదివారం రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దేవరకొండలో మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి కార్మికుల సమస్యలను మంత్రికి వివరించడం జరిగింది. గత రెండు నెలలుగా వేతనాల రావడంలేదని చేసే పని సమానమైనప్పుడు వేతనాల్లో వ్యత్యాసాలు ఉన్నాయని తక్షణమే రెండవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని ఆయన కోరారు. అంగన్వాడి లపై పని భారం తగ్గించాలని ప్రభుత్వ పాఠశాలకు సమానంగా వేసవి సెలవులు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా 18 వేల వేతనం తక్షణమే అమలు చేయాలని కోరడం జరిగింది. మిషన్ భగీరథ కార్మికులు చాలీసాలను వేతనాలతో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పదివేల రూపాయలతో బతకడం కష్టంగా ఉందని కనీస వేతనం 26,000 చెల్లించాలని ప్రతినెలా వేతనాలు ఇప్పించాలని కోరగానే ముఖ్యమంత్రితో చర్చించి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. గ్రామపంచాయతీ కార్మికులకు అతి తక్కువ వేతనాలు ఉన్నాయని గత మూడు నాలుగు నెలలుగా సరిగా రావడం లేదని వేతనాలు పెంచాలని మద్యాన్ని బోయిన కార్మికుల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని వాళ్ళని వంట కార్మికులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని కోరడం జరిగింది త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారం చేస్తామని



కార్మికులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడమ సుమతమ్మ, జిల్లా అధ్యక్షురాలు వణం రాధిక, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు డివిజన్ కోశాధికారి జూలూరు వెంకట్రాములు, అంగన్వాడి నాయకులు శాంతాబాయి, మనెమ్మ, రెండవ ఏఎన్ఎం నాయకులు పద్మ రుక్సాన,కాంతమ్మ, నాగాశ్రి ,అన్నమ్మ,పార్వతి,మిషన్ భగీరథ కార్మికులు రవి,లింగమయ్య ,ఎల్లయ్య, శ్రీను ,శివ గ్రామపంచాయతీ కార్మికులు జవహార్ లాల్,వెంకటమ్మ పుష్పమ్మ, మధ్యాహ్న భోజనం కార్మికులు రాణి, అంజమ్మ కళ్యాణి దానమ్మ పద్మ ,మండల కార్యదర్శి ఏ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు..



## విజయ సంకల్ప సమ్మేళనం విజయవంతం చేయండి చలో ఎల్బీ స్టేడియం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 10 : ఈనెల 12వ తారీఖున ఎల్బీ స్టేడియంలో బూత్ అధ్యక్షులు విజయ సంకల్ప సమ్మేళన కార్యక్రమానికి కేంద్ర హెూం సహకార శాఖ మంత్రి అమిత్ షా విచ్చేస్తున్నారు .కావున మండలంలో ఉన్న బూత్ అధ్యక్షులు మండల జిల్లా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జిల్లా నాయకులు బండారు సత్యనారాయణ, దయ్యాల కుమారస్వామి, దళిత మోర్చా మండల అధ్యక్షులు మేడి సాగర్, మండల కోశాధికారి బూడిద నరసింహ గౌడ్, భూత్ అధ్యక్షులు రాంరెడ్డి, పైల్ల ప్రశాంత్ ,గణేష్ రెడ్డి, రాగటి మచ్చగిరి ,యాస వెంకట్రెడ్డి, ఆకుల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 10 :

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని శ్రీశ్రీశ్రీ యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానము యాదగిరిగుట్టలో సోమవారం రోజు నుంచి ప్రారంభం కానున్న శ్రీ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవములకు రావలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మరియు దేవస్థానం అర్చకులు, యాదాద్రి ముఖ్య కార్యనిర్వహణాధికారి.

## ధర్మారెడ్డి పల్లి చాకలి ఐలమ్మ రజక సంఘం అధ్యక్షునిగా - ఆమనగంటి బాలరాజు ఎన్నిక



పోచంపల్లి,మార్చి 10 ( వార్త మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండల ధర్మారెడ్డి పల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ రజక సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రజక సంఘం అధ్యక్షులుగా ఆమనగంటి బాలరాజు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా అమనగంటి శంకర్, ఉపాధ్యక్షులుగా ఆమనగంటి దేవరాజు, శంకర్, నరసింహ,సత్తయ్య, శంకర్ సంయుక్త కార్యదర్శిగా ఆమనగంటి మల్లేష్, పెద్ద గణేష్, కోశాధికారి ఆమనగంటి మురళి, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు ఆమనగంటి బాలరాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో అధ్యక్ష పదవి కట్ట పెట్టినందుకు రజక సంఘ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు, రజక సంఘ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారెడ్డి పల్లి రజక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 10.. లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో లాలాపేట్ రామ్ థియేటర్ వద్ద అమావాస్య రోజును పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి లాలాగూడ ఇన్స్పెక్టర్ పల్లె పద్మ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం శాశ్వత అధ్యక్షులు నేతి రాములు గుప్తా, అధ్యక్షులు మడి పడగ శ్రీనివాస్ గుప్తా తో పాటు పలువురు పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి పందిరి సాంబశివ గుప్త, కోశాధికారి ఎని. శెట్టి భాస్కర్ గుప్తా, ఇంగు వెంకటేశం గుప్తా, కాపర్తి ఇంద్రయ్య గుప్తా, ముక్కాల రవి ప్రకాష్, పి. శ్రీనివాస్, ఈ. వెంకటేష్, ఎన్. శ్రీనివాస్, బూస శ్రీనివాస్ తో పలువురు పాల్గొన్నారు.



## ప్రతి వర్షపు నీటి చుక్కను చెరువులో నింపే బాధ్యత ప్రభుత్వానిదే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### సంస్థాన్ లో మేళ్లచెరువును సందర్శించిన - ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపూర్, మార్చ్ 10(వార్త మిర్రర్ ):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలోని మేళ్లచెరువు చెరువును పరిశీలించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అనంతరం రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు లో చాలా కాలంగా చెరువులను పట్టించుకోనీ కారణంగా అడుగంటిపోయాయ్ ప్రతి వర్షపు నీటి చుక్కను చెరువులో నింపే బాధ్యత ప్రభుత్వం పై ఉన్నది...గొలుసు కట్టు పద్ధతి ద్వారా అన్ని చెరువులలో నీటిని నింపాల్సిన అవసరం ఉన్నదిచెరువులను సుందరీ కరణ చేసి ఆహ్లాదకరంగా పార్కులను ఏర్పాటు చేయాల్సిందిబెంగుళూరు కు చెందిన ఆనంద్ మల్లిగం అనే “లెక్ మెన్ ఆఫ్ బెంగుళూర్” సిటీ గా పెరోధింన నిపుణులతో పరిశీలించడం జరిగింది...త్వరలో ప్రణాళిక సిద్ధం చేసి చెరువులను నింపి నీటి సమస్యను తగ్గిస్తాం. ఈ కార్యక్రమంలో నారాయణపూర్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా మాజి సర్పంచ్ జన్మదిన వేడుకలు

మందమర్రి మార్చి 10: వార్త మిర్రర్ ప్రతినిధిమండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిర్రకుంట గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఒడ్నాల కొమురయ్య జన్మదిన వేడుకలు ఆదివారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన కేకును కోసి వేడుకలు నిర్వహించారు.ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడ్ల రమేష్ మాట్లాడుతూ మండల కాంగ్రెస్ నాయకులు కొమురయ్య మరిన్ని పుట్టిన రోజులు జరుపుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు కాసర్ల శ్రీనివాస్,బీరం శ్రీనివాస్,మైనారిటీ నాయకులు ఎండి ఇసాక్,యువ నాయకులు ఎండీ జావిద్ ఖాన్,గడ్డం శ్రీనివాస్,సింగరేణి సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగ మల్లేష్, సీనియర్ రిపోర్టర్ విత్తనాల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



## శ్రీ యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆఖండ జ్యోతి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 10 : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపల్ కేంద్రంలో శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి అఖండ జ్యోతి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు .

## సైన్స్ ఎగ్జిబిషన్ లో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



జల్పల్లి వార్త మిర్రర్ మార్చ్ 10 : మహేశ్వరం నియోజకవర్గం లోని జలపల్లి మున్సిపాలిటీ కాలనీ లో షైన్ మోడల్ స్కూల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల కనబరిచిన ప్రతిభను చిన్నారులని అభినందించిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి.ఈ కార్యక్రమంలో జలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ మరియు షైన్ మోడల్ స్కూల్ చైర్మన్ వైస్ చైర్మన్ మరియు ఉపాధ్యాయులు మరియు కౌన్సిలర్లు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# సెకండ్ హ్యాండ్ కార్ కొంటున్నారా.? ముందు ఈ విషయాలు గమనించండి



ఒకప్పుడు కారు అంటే ఉన్నత వర్గాలకు చెందిన వారికి మాత్రమే పరిమితమనే ఆలోచనలో ఉండే వాళ్లం. కానీ ప్రస్తుతం పరిస్థితులు మారిపోయాయి. మధ్య తరగతి వారు కూడా కారు కొనుగోలు చేసే రోజులు వచ్చేశాయ్. మరీ ముఖ్యంగా కరోనా మహమ్మారి తర్వాత సెకండ్ హ్యాండ్ కారు కొనుగోలు చేసే వారి సంఖ్య పెరుగుతోంది. బైక్ ధరలోనే కార్లు కూడా లభిస్తుండడంతో పెద్ద ఎత్తున ప్రజలు కార్ల కొనుగోలుకు..ఒకప్పుడు కారు అంటే ఉన్నత వర్గాలకు చెందిన వారికి మాత్రమే పరిమితమనే ఆలోచనలో ఉండే వాళ్లం. కానీ ప్రస్తుతం పరిస్థితులు మారిపోయాయి. మధ్య తరగతి వారు కూడా కారు కొనుగోలు చేసే రోజులు వచ్చేశాయ్. మరీ ముఖ్యంగా కరోనా మహమ్మారి తర్వాత సెకండ్ హ్యాండ్ కారు కొనుగోలు చేసే వారి సంఖ్య పెరుగుతోంది. బైక్ ధరలోనే కార్లు కూడా లభిస్తుండడంతో పెద్ద ఎత్తున ప్రజలు కార్ల కొనుగోలుకు మొగ్గు చూపుతున్నారు. అయితే సెకండ్ హ్యాండ్ కార్లను కొనుగోలు చేసే సమయంలో కొన్ని జాగ్రత్తలు పాటించాలని నిపుణులు చెబుతున్నారు. ఇంతకీ ఆ జాగ్రత్తలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..సెకండ్ హ్యాండ్ కొనుగోలు చేసే సమయంలో ప్రాథమికంగా తెలుసుకోవాల్సిన అంశం. సదరు కారుకు గతంలో ఎప్పుడైనా ప్రమాదం జరిగిందా అన్న విషయాన్ని తెలుసుకోవాలి. ప్రమాదం జరిగిన కార్లు సెంటిమెంట్‌గానే కాకుండా, కారులోని పార్ట్స్ కూడా దెబ్బతిని ఉంటాయని గుర్తుంచుకోవాలి. ఇక మీరు కొనుగోలు చేసిన కారుకు సంబంధించిన ఏమైనా లోన్ పెండింగ్‌లో ఉంద అన్న విషయాలను సైతం గమనించాలి. కారు ఫైనాన్షియల్ స్టేటస్ ఏంటో తెలుసుకోవాలి. ఇక కారు కొనుగోలు చేసే ముందు కచ్చితంగా ఒక మంచి మెకానిక్‌తో కారును చూపించుకోవాలి. కారులో ఉన్న లోపాలను మెకానిక్స్ అయితే సరిగ్గా గుర్తిస్తారు. ఒకసారి టెస్ట్ డ్రైవ్ చేసిన తర్వాతే కారును కొనుగోలు చేయాలి. వాహనం నడుస్తున్నప్పుడు ఇంజిన్?తో సహా, ఇతర భాగాల నుంచి ఏవైనా శబ్దాలు వస్తున్నాయా? లేదా? అనేది చూసుకోవాలి. అలాగే కారులో ప్రధానమైన ఇంజిన్, గేర్ బాక్స్, సస్పెన్షన్, బ్రేక్?లు సరిగ్గా ఉన్నాయా లేదా చూసుకోవాలి. భవిష్యత్తులో వాటికి ఏమైనా ఖర్చు చేయాల్సి ఉంటుందా అన్న విషయాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాలి. మీరు ఒకవేళ స్వల్పకాలిక వ్యవధి కోసం కారును తీసుకుంటే కచ్చితంగా కారు రీసేల్ వస్తుందా లేదా అన్న అంశాన్ని పరిగణలోకి తీసుకోవాలి. మీరు అనుకున్న మొత్తానికి కారు రీసేల్ ఉంటేనే ఆ కారును కొనుగోలు చేయాలి. ఇక మీరు కొనుగోలు చేయాలనుకుంటున్న కారుకు సంబంధించిన డ్యాక్యుమెంట్స్ పరిశీలించాల్సి ఉంటుంది. ఆర్టీవో ఆఫీస్ జారీ చేసిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, బీమా పాలసీ, ఇతర ఆర్థిక సంబంధిత పత్రాలు అన్నింటినీ పరిశీలించిన తర్వాతే కారు కొనుగోలు చేయాలి. మరిన్ని బిజినెస్ వార్తల కోసం క్లిక్ చేయండి..

# ఎన్నికల తర్వాత బంగారం ధర రూ.70,000 దాటుతుందా? కారణాలు ఏమిటి



ఒకవైపు షేర్ మార్కెట్ లో జోరు కొనసాగుతోంది. మరోవైపు బంగారం కొత్త గరిష్టాలను తాకుతోంది. సాధారణంగా ఇది చాలా అరుదుగా కనిపిస్తుంది. ప్రస్తుతం బిజినెస్ సెషన్‌లోనూ బంగారం ధర రూ.65000 పైన ట్రేడవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో రానున్న రోజుల్లో బంగారం మరింత పెరగవచ్చని భావిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత బంగారం ధర పది గ్రాములకు రూ.70 వేల వరకు పెరగవచ్చని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. ఒకవైపు షేర్ మార్కెట్ లో జోరు కొనసాగుతోంది. మరోవైపు బంగారం కొత్త గరిష్టాలను తాకుతోంది. సాధారణంగా ఇది చాలా అరుదుగా కనిపిస్తుంది. ప్రస్తుతం బిజినెస్ సెషన్‌లోనూ బంగారం ధర రూ.65000 పైన ట్రేడవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో రానున్న రోజుల్లో బంగారం మరింత పెరగవచ్చని భావిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత బంగారం ధర పది గ్రాములకు రూ.70 వేల వరకు పెరగవచ్చని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం బంగారం ధర పెరగడానికి రెండు ముఖ్యమైన కారణాలు ఉండవచ్చు. ఒక దేశంలో సుస్థిర ప్రభుత్వం, మరో దేశంలో %ఖు% ఫెడరల్ రిజర్వ్. ఈ రెండు అంశాలు కలిసి బంగారాన్ని కొత్త శిఖరాలకు ఎలా తీసుకెళ్లగలవో చూద్దాం. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మే 1న అమెరికన్ బ్యాంక్ వడ్డీ రేట్లలో పెద్ద కోత పెట్టవచ్చు. ఫెడ్ చీఫ్ ప్రసంగంలో దీని సూచన స్పష్టంగా కనిపిస్తుంది. రానున్న రోజుల్లో దేశ జీడీపీ, ద్రవ్యోల్బణం గణాంకాలు మరింత మెరుగ్గా ఉంటాయని దరీబా జ్యువెలర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ తరుణ్ గుప్తా తెలిపారు. దీని ప్రభావం బంగారం ధరపై కనిపిస్తుంది. మరోవైపు అక్షయ తృతీయ కూడా మే నెలలోనే జరగనుంది. ఈ కాలంలో డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. అలాంటప్పుడు బంగారం ధర కూడా పెరుగుతుంది. బంగారం ధర 70 వేల రూపాయల స్థాయికి ఎలా చేరుకుంటుందో తెలుసుకుందాం. ఈసారి 70 వేలు దాటిన బంగారం! మే నెలలో బంగారం ధర 70 వేల రూపాయల స్థాయికి చేరుకుంటుంది. అంటే బంగారం ధర ప్రస్తుత స్థాయి నుంచి భారీగానే పెరగవచ్చు. రానున్న మూడు నెలల్లో బంగారం ధర 8 శాతానికి పైగా పెరగడాన్ని మనం చూడవచ్చు. ప్రస్తుతం పది గ్రాముల బంగారం ధర 66270 రూపాయలుగా ఉంది. ప్రస్తుత సంవత్సరంలో బంగారం ధరలో 1.6 శాతం పెరుగుదల కనిపించింది. గత రెండు నెలలుగా ఉండాల్సిన బంగారం ఇంత వరకు కనిపించలేదు. కారణం ఏమిటి? బంగారం ధర పెరగడానికి ఫెడ్ చేసిన తగ్గింపు అతిపెద్ద కారణం. దీని తేదీని ఫెడ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ ప్రకటించవచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, జెరోమ్ పావెల్ తన ప్రసంగంలో మే 1న వడ్డీ రేట్ల తగ్గింపు తేదీని ఖరారు చేయవచ్చు. ఈ ట్రిగ్గర్ కారణంగా బంగారం ధర పెరిగింది. ఈ ట్రిగ్గర్ రాబోయే రోజుల్లో కొనసాగవచ్చు. 70,000 రూపాయల స్థాయికి చేరుకోవచ్చు. మే నెలలో బంగారం ధర 70 వేల రూపాయలకు చేరుకునే అవకాశం ఉంది. దేశంలో కొత్త ప్రభుత్వం కూడా ఏర్పడింది. స్థిరంగా ఉంటుందని భావిస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, స్థిరమైన ప్రభుత్వం, ఆర్థిక డేటా రాబోయే నెలల్లో మెరుగుపడుతుందని భావిస్తున్నారు. %ఖీ% 2024 నాలుగో త్రైమాసికం, పూర్తి ఆర్థిక సంవత్సరం గణాంకాలు ఏప్రిల్, మే నెలల్లో మాత్రమే విడుదల చేయబడతాయి. ఇది కాకుండా, ద్రవ్యోల్బణం డేటా కూడా మెరుగుపడే అవకాశం ఉంది. దీని ప్రభావం రానున్న రోజుల్లోనూ చూడవచ్చు. మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి

# దేవరకొండ నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**శ్రీశైలం సొరంగ మార్గం డిండి ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేస్తాం**

**అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం**

**రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రాఫి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**





దేవరకొండ మార్చి 10 వార్త మిర్రర్ :దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధికి మరింత కృషి చేస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం నాడు దేవరకొండ నియోజకవర్గం లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే బాలు నాయక్ తో నియోజకవర్గంలో విస్తృత పర్యట చేశారు. పర్యటనలో భాగంగా చింతపల్లి సాయిబాబా ఆలయ ఛైర్మన్ మంచి కంటి ధనుంజయ్,ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.మంత్రి సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చింతపల్లి మండల కేంద్రంలో 2 కిలోమీటర్ల మేర హైదరాబాద్ నాగార్జునసాగర్ రహదారిని నాలుగు కోట్ల రూపాయల వ్యయంతో టు వే లైన్ నుండి ఫోర్ వే లైన్ గా వెడల్పు చేసి పటిష్టపరిచే పనుల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం దేవరకొండ పట్టణంలో డిండి క్రాస్ నుండి మైనంపల్లి గ్రామం వరకు చేపట్టనున్న రోడ్డు వెడల్పుకు, సెంటర్ లైటింగ్లకు 14 కోట్ల రూపాయల పనులకు శంకుస్థాపన చేశారు.మంత్రి దేవరకొండ పట్టణంలో గుట్ట పైన వెలసిన నిర్మాణంలో ఉన్న శ్రీ గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి పనులను పరిశీలించారు. ఆలయ నిర్మాణ పనులు, జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం దేవరకొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా మిత్రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూరాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలు, కళాశాలలను నిర్మిస్తామని తెలిపారు. 40 కోట్ల రూపాయలతో రోడ్లు బాగు చేసేందుకు నిధులు మంజూరు చేస్తున్నామన్నారు.నల్గొండ నుండి కొల్లాపూర్ వరకు వయా మల్లేపల్లి, దేవరకొండ ,కల్వకుర్తి, మీదుగా జాతీయ రహదారిగా మార్చాలని కేంద్ర రవాణా శాఖ మంత్రిని, ప్రధానమంత్రిని కోరామని, త్వరలోనే ఈ రోడ్డు ను ప్రారంభిస్తామని తెలిపారు.ఎస్ఎల్బీసీ సొరంగ మార్గానికి డిండి ప్రాజెక్టుకు గత ప్రభుత్వం 3000 కోట్ల రూపాయలు కేటాయించి ఉంటే పాలమూరు, నల్గొండ జిల్లాలకు కరువు ఉండేది కాదన్నారు.ఎన్ని వేల కోట్లైనా సరే శ్రీశైలం సొరంగ మార్గం డిండి ప్రాజెక్టు లను త్వరితగత్తిన పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు.దేవరకొండ నియోజకవర్గం లో ఎమ్మెల్యే కోటా కంటే ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పారు.దేవరకొండతో పాటు, రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల కళాశాలలను నిర్మిస్తామన్నారు.నియోజకవర్గం లో ఎక్కడ పంచాయతీ రోడ్డు ఉన్న దానిని రోడ్లు మరియు భవనాల రోడ్డుగా మార్చి ప్రతి తండాకు ,గ్రామానికి రోడ్లు వేయించే బాధ్యత తనదని అన్నారు.ఈ ప్రాంత అడవి బిడ్డలకు ఎంత చేసినా తక్కువేనని మంత్రి తెలిపారు.పట్టణంలోని గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి నిధులు ఇస్తానని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమాలలో అధికారులు ,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# దేవరకొండ నియోజకవర్గం లో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి**

**వినతిపత్రం ఇచ్చిన ఏఐఎస్ఎఫ్**

దేవరకొండ మార్చి 10 వార్త మిర్రర్ :అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ దేవరకొండ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మరియు సినిమాటోగ్రాఫి శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి ప్రభుత్వం ఇటీవల విడుదలచేసిన డిఎస్సి కంటే ముందుగా టెట్ నిర్వహించి అనంతరం డిఎస్సీ ద్వార పూర్తిస్థాయిలో ఖాళీలను భర్తీ చేయాలని ,వెనుకబడిన దేవరకొండ నియోజకవర్గం గిరిజనులు ఎక్కువ ఉన్న ప్రాతం కావున ఈ ప్రాంత విద్యార్థుల సౌకర్యార్థం గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని, ఎస్సీ, బీసీ వసతి గృహాల విద్యార్థులకు పక్కా భవనాలు ఏర్పాటు చేయాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, పీజు రియంబర్స్ మెంట్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, గత ప్రభుత్వం చేపట్టిన 'మన ఊరు మన బడి' పథకంలో నిధుల దుర్వినియోగంపై తగు విచారణచేసి చర్యలు తీసుకోవాలని,అదేవిధంగా పాఠశాలస్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు మౌలిక సదుపాయాలు కల్పించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాని వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది.మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే పరిష్కారం చేస్తాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, డివిజన్ అధ్యక్షులు, ఆర్గనైజింగ్ కార్యదర్శి సూరిగి వినయ్, షేక్ శంశోద్ధిన్,వట్టేపు శివకుమార్, రమేష్ తదితరులు ఉన్నారు







# ప్రాచీన శివాలయన్నీ దర్శించుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సన్మానించిన శివాలయ అధ్యక్షులు పాలకూర్ల యాదయ్య

సంస్థాన్ నారాయణపూర్, మార్చి 10(వార్త మిర్రర్ ): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలోని ప్రాచీన ఉమా మహేశ్వర స్వామి దేవాలయా వార్షికోత్సవ శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విచ్చేసి దర్శించుకోవడం జరిగింది. అనంతరం శివాలయం అధ్యక్షులు పాలకుర్ల యాదయ్య గౌడ్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని సన్మానించారు.. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు పాలకుర్ల సతీష్ గౌడ్,విరమల్ల కేశవులు,సుర రాజయ్య, శ్రీశేలం, గూడూరి ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, గుత్త ప్రేమ్ చందర్ రెడ్డి,ఏపూరి సతీష్,కోన్ రెడ్డి నర్సింహా, జక్కిడి చంద్రారెడ్డి, బిక్షపతి నాయక్, బాలునాయక్, గునిగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సావిత్రి భాయి పూలే 127వ వర్ధంతి

దేవరకొండ మార్చి 10 వార్త మిర్రర్ :భారతదేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రి భాయి పూలే 127వ వర్ధంతి సందర్భంగా సిపిఐ దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్లో వారి చిత్రపటానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు,సిపిఐ పట్టణ కార్యదర్శి జూలూరి వెంకట్రాములు,మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి, కిన్నెర యాదయ్య,ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు,ఆర్గనైజింగ్ కార్యదర్శి సూరిగి వినయ్, షేక్ శంశోద్ధిన్, నాయకులు కాటం గోవర్ధన్,అలమోని మల్లయ్య,బక్కయ్య, మల్లమ్మ పాల్గొన్నారు..



# రైతుబంధు'పై సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 10 : తెలంగాణ రైతులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం శుభవార్తను వినిపించింది. రైతు బంధు పథకాన్ని రైతు భరోసాగా మార్చడంతోపాటు ఆర్థిక సాయాన్ని కూడా పెంచనుంది.వర్షాకాలం నుంచి ఈ పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. జూన్ లో రుతుపవనాలు వచ్చిన తర్వాత సాగు మొదలవుతుంది. ఆ సమయంలో వ్యవసాయనికి అవసరమైన పెట్టుబడిని అందజేయాలని రేవంత్ ప్రభుత్వం భావిస్తోంది. కేవలం సాగు భూములకే ఈ సాయాన్ని అందజేస్తున్నారు.గత ప్రభుత్వ హయంలో కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు కూడా రైతు బంధు ఇచ్చినట్లు ప్రస్తుత ప్రభుత్వం గుర్తించింది. ఆర్థికంగా బలమైన వ్యక్తులకు కూడా రైతు బంధు ఇవ్వడంపై విమర్శలు వస్తుండటంతో అర్హులైనవారికి అందజేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తులు చేస్తోంది. వచ్చే వర్షాకాలం నుంచి రైతుబంధు పథకం పేరు రైతు భరోసాగా మారుతోంది. పెట్టుబడి సాయాన్ని కూడా ఎకరాకు రూ.10వేల నుంచి రూ.15వేలకు పెంచుతున్నారు. రైతులకు, కౌలు రైతులకు ఇద్దరికీ పెట్టుబడి సాయం అందనుంది.రైతులకు ఆర్థికంగా అండగా ఉండేందుకు, పెట్టుబడికి ఇబ్బంది పడకుండా ఉండేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని ప్రారంభించింది. భూమి ఉన్న ప్రతి రైతుకు సాయాన్ని అందించారు. గత వర్షాకాలం వరకు సీజన్ కు రూ.72,910 కోట్లను అందజేసింది. రేవంత్ ప్రభుత్వం కూడా రైతుబంధును యాసంగిలో కొనసాగించింది.కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలను ప్రకటించింది. అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు పథకాలను ప్రారంభించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంచడం, రూ.500కే సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు పథకాన్ని అమలు చేస్తోంది.



# ఆరూర్ గ్రామ రెవెన్యూ పరిదీలోని భూమిలో జెసిపితో రోడ్డు వేసిన వెంకటాపురం గ్రామస్తులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 10 : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూరు గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిలో ఆదివారము రోజున వెంకటాపురం గ్రామస్తులు జెసిపితో రోడ్డు వేయడం జరిగింది. గత పూర్వకాలం నుండి ఉన్న రోడ్డును వెంకటాపురం గ్రామస్తులు అక్రమించుకుంటు రోడ్డు వేసినారు. అరూర్ గ్రామస్తులు దీని వెంటనే ఆపాలని గ్రామ ప్రజలకు న్యాయం కావాలని వలిగొండ తహసీల్దార్ స్పందించి సర్వే చేయించి ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆరూరు గ్రామ ప్రజలు గ్రామ నాయకులు కోరుకుంటున్నారు. వారు బండారు నరసింహారెడ్డి, కసరబోయిన లింగయ్య, బద్దం రఘుపతి రెడ్డి, కోయిలపాక చిమ్మయ్య, చంద్రయ్య, జింకల మల్లేశం, బాలయ్య, జింకల నవీన్, కొయ్యగూరు మధు, ఎర్ర సాయి, నరాల మహేష్, నల్ల రాజు, ముక్కాల గణేష్, లింగస్వామి, రేఖ మచ్చ గిరి, నల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.